## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 100 | మంగళవారం, జూలై 9, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2


2లో

## లిక్కర్ స్కాం: మరోసారి కోర్టుకు కవిత.. బెయిల్ వచ్చేనా?


2లో

## రైతుభరోసాపై యజమాని, కౌలుదారు ముందే మాట్లాడుకోవాలి: మంత్రి తుమ్మల


2లో

## కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ గతే.. మంత్రులకు కాల్ చేస్తే తీయలేదు: ఈటల ఫైర్



## ఎమ్మెల్యేల అనర్హతపై పిటిషన్లు.. కోర్టులో విచారణ వాయిదా

హైదరాబాద్ : బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై హైకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా అనర్హత పిటిషన్లపై విచారణకు అర్హతలేదని డైరెక్టర్ జనరల్ వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు విచారణను ఈ నెల 11కి వాయిదా వేసింది. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు ప్రకటించాలని కోరుతూ హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్‌లో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పేర్లను ప్రధానంగా ప్రస్తావించారు.

# ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో.. స్కిల్ యూనివర్సిటీ

- వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- అసెంబ్లీ సమావేశాలకు ముందే నివేదికివ్వండి
- 24 గంటల్లోనే తగిన నిర్ణయం తీసుకుంటాం
- కోర్సులు, పాఠ్యాంశాలపై అధ్యయనం చేయండి
- వర్సిటీ ఏర్పాటు వ్యవహారాల పర్యవేక్షణకు..
- నోడల్ డిపార్ట్‌మెంట్‌గా పరిశ్రమల శాఖ: రేవంత్
- పారిశ్రామికవేత్తలు, అధికారులతో సీఎం సమీక్ష



హైదరాబాద్, జూలై 8 : రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ఒకటి రెండు రోజుల ముందుగానే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో రావాలని అధికారులతోపాటు, పారిశ్రామికరంగ ప్రముఖులకు సూచించారు. ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం 24 గంటల్లోనే ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన స్కిల్ యూనివర్సిటీ అంశంపై సోమవారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో కలిసి సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతోపాటు పారిశ్రామికవేత్తల అభిప్రాయాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తే బాగుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఐటీ కంపెనీలతోపాటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ-సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలనేది

(మిగతా 2వ పేజీలో)



## అమాయక ప్రజలపై సర్కారు కక్ష

### మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రోద్బలంతో దుశ్చర్య
### ఆ స్థలాలను ఎప్పుడో క్రమబద్ధీకరించాం: కేటీఆర్

హైదరాబాద్, జూలై 8 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై కక్షగట్టి వేధింపులకు పాల్పడుతోందని, అలాంటి వాటిని వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలో ప్రజలు కట్టుకుంటున్న ఇళ్లను అక్రమంగా కూల్చారని, దీనిపై చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. కాంగ్రెస్ నాయకులు అమ్మిన, కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించిన ప్లాట్లలో నిర్మించుకుంటున్న ఇళ్లను మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఏం ఆశించి కూలగొట్టించారో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మద్దతుగా వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులతో నిర్బంధిస్తారా..?

(మిగతా 2వ పేజీలో)


2లో

## మట్టి గణపతిని పూజిద్దాం

ఏపీ డిప్యూటీ సీఎం, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్

## బడి కోసం పాక కట్టారని సోషల్ మీడియా ద్వారా తెలిసింది: మంత్రి నారా లోకేశ్



పార్వతీపురం మన్యం జిల్లా కిందుగూడ గ్రామస్తులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. కిందుగూడ ఓ గిరిజన గ్రామం. అక్కడ పాఠశాల కోసం ఎలాంటి భవనాలు లేవు. దాంతో, కిందుగూడ గ్రామంలో గిరిజనులు శ్రమదానం చేసి బడి కోసం ఓ పూరి పాకను నిర్మించారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పాఠశాల కోసం పూరి పాక నిర్మించారని సోషల్ మీడియా ద్వారా తెలిసిందని, బడి కోసం గిరిజనులు చేసిన కృషి అభినందనీయం అని పేర్కొన్నారు. కిందుగూడలో పాఠశాలకు పక్కా భవనం నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.


2లో

## కడప నుంచే కాంగ్రెస్ జెండాఎగరేద్దాం

- ఏపీలో షర్మిలదే విపక్ష పాత్ర.. 2029లో ఆమే సీఎం.. ఇక్కడ బీజేపీ అంటే బాబు, జగన్, పవన్
- రాహుల్‌ను ప్రధాని చేయాలన్న వైఎస్ కోరిక తీరుద్దాం.. తెలంగాణ ముఖ్యమంత్రి పిలుపు
- బీజేపీతో తెరవెనుక పొత్తు పెట్టుకున్నవారు వైఎస్ వారసులా?
- రాహుల్ గాంధీ భావి ప్రధాని: షర్మిల..పీసీసీ సభకు తరలివచ్చిన నేతలు, తెలంగాణ మంత్రులు

# లిక్కర్ స్కాం: మరోసారి కోర్టుకు కవిత.. బెయిల్ వచ్చేనా?

ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో సీబీఐ కేసులో డిఫాల్ట్ బెయిల్ కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత.. రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో, ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని ఆదేశించింది. కాగా, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ స్కాంలో బెయిల్ విషయమై మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో డిఫాల్ట్ బెయిల్ కోరుతూ కవిత సోమవారం రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో గురువారంలోగా కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని కోర్టు ఆదేశించి?ంది. ఈ క్రమంలో డిఫాల్ట్ బెయిల్‌పై రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం విచారణ చేపట్టనుంది. మరోవైపు.. లిక్కర్ స్కాం కేసులో కవిత పాత్రపై సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకునే అంశంపై కూడా కోర్టు విచారణ చేపట్టనుంది.



# రైతుభరోసాపై యజమాని, కౌలుదారు ముందే మాట్లాడుకోవాలి: మంత్రి తుమ్మల

ఖమ్మం: తెలంగాణలో పంట వేసే రైతులకే రైతు భరోసా ఇవ్వాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిక అని చెప్పుకొచ్చారు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. అలాగే, రాష్ట్రంలో పంట రుణ మాఫీ తర్వాతే రైతు భరోసా ప్రారంభిస్తామని క్లారిటీ ఇచ్చారు. కాగా, ఖమ్మంలోని వేంసూరులో తుమ్మల మీడియాతో మాట్లాడుతూ..'సహకార స్ఫూర్తితో వచ్చిన సహకార సంఘాలు రైతులకు ఉపయోగపడటం లేదనే భావన ఉంది. సహకార బ్యాంక్‌లో రుణాలు తీసుకున్న వారికి మాత్రమే మెంబర్‌షిప్ ఉండాలి. ఓట్ల కోసం మెంబర్‌షిప్ ఇవ్వకూడదు. రైతులందరికీ రుణాలు ఇవ్వాలి. రైతులకు కావల్సిన అన్నింటినీ రివైజ్‌డ్ చేసి వడ్డీ లేని రుణాలు వచ్చేలా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన బాధ్యత రైతులే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా ఆగస్టు 15వ తేదీ లోపు ముప్పై వేల కోట్లు రైతులకు ఇవ్వబోతున్నాం.



# కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ గతే.. మంత్రులకు కాల్ చేస్తే తీయలేదు: ఈటల ఫైర్

హైదరాబాద్: కార్పొరేటర్ కాంగ్రెస్‌లో చేరడంలేదని అక్రమంగా పేదల ఇళ్లను కూల్చివేయడం కరెక్ట్ కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు మాల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్. భూముల ధరలు పెరిగాయని ఇప్పుడు కూల్చివేయటం దారుణం అంటూ కామెంట్స్ చేశారు. కాగా, ఈటల రాజేందర్ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. అక్రమ కట్టడాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లు కూల్చివేస్తోంది. ఫిరోజ్‌గూడలో సాయిప్రియ ఎన్‌క్లేవ్‌లో ఉద్యోగులు, నిరుపేదలు 30 ఏళ్ల కిందట భూములు కొనుగోలు చేశారు. స్థానిక కార్పొరేటర్ కాంగ్రెస్‌లో చేరడంలేదని ఇళ్లను కూల్చివేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అక్కడున్న నిర్మాణాలను అకారణంగా కూల్చేశారు. భూముల ధరలు పెరిగాయని ఇప్పుడు కూల్చివేయటం దారుణం. అవి అక్రమ భూములు అయితే ఇన్ని రోజులు ఎందుకు కూల్చివేయలేదు. ప్రభుత్వ అధికారులు ఇళ్ల నిర్మాణానికి, గృహ రుణాలకు ఎలా అనుమతి ఇచ్చారో సమాధానం చెప్పాలి. సమస్య ఉత్పన్నమైతే పరిష్కరించాల్సిన ప్రభుత్వం హింసకు గురిచేయడం సరైన పద్దతి కాదు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి కారణంగా పేదలు రోడ్డున పడ్డారు. కేసీఆర్ ఇలాంటి చర్యలకు పాల్పడితేనే అధికారం కోల్పోయారు. ఈ సమస్యపై మాట్లాడటానికి అధికారులు, మంత్రులకు ఫోన్ చేస్తే వారు మాట్లాడటం లేదు. మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటికి ఫోన్ చేసినా వారు లిఫ్ట్ చేయలేదు. ప్రభుత్వ చర్యలను కచ్చితంగా అడ్డుకుంటాం' అని వ్యాఖ్యలు చేశారు.

# అమాయక ప్రజలపై సర్కారు కక్ష



అని ప్రశ్నించారు. రేవంత్‌కు అన్నగా ప్రచారం చేసుకుంటూ సుధీర్‌రెడ్డి చేస్తున్న అరాచకాలపై ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోవాలని సీఎంను కోరారు. కాంగ్రెస్ నాయకులు రాందాసగౌడ్, జగదీశ్వర్‌రెడ్డి, అదే పార్టీకి చెందిన కార్పొరేటర్ అమర్‌సింగ్ కుటుంబం అమాయక ప్రజలకు ఈ ప్లాట్లు అమ్మారని, వీటిని రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించిందని గుర్తు చేశారు. గతంలో రెవెన్యూ అధికారులు ఇది పట్టా భూమిగా ఎన్వోసీ జారీ చేశారని తెలిపారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్న లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం 118జీవో పరిధిలోకి చేర్చి ప్లాట్ యజమానులకు మేలు చేసిందని పేర్కొన్నారు. ఈ విషయంలో అక్కడి మేయర్ జక్క వెంకట్‌రెడ్డిని, కార్పొరేటర్లను కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తోందని తెలిపారు.

# ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో.. స్కిల్ యూనివర్సిటీ

తమ ప్రభుత్వ సంకల్పమని సీఎం పేర్కొన్నారు. యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించిన ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో చర్చించాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువు విధించుకుని ప్రతిపాదనలను రూపొందించాలని, అసెంబ్లీ సమావేశాలకు మరో 15 రోజుల సమయం మాత్రమే ఉన్నందున.. ప్రతి ఐదు రోజులకోసారి సమావేశం కావాలని అన్నారు. సమీక్ష సమావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్‌ను సీఎం రేవంత్ పరిశీలించారు.

**ఐఎసబీ తరహాలో ప్రత్యేక బోర్డు..**

స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకుగాను.. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎసబీ) తరహాలో ఒక ప్రత్యేక బోర్డును ఏర్పాటుచేయాల్సి ఉంటుందని సమావేశంలో చర్చ జరిగింది. అయితే బోర్డు ఏర్పాటయ్యే వరకు సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని సీఎం నిర్ణయించారు. దీంతోపాటు యూనివరిటీలో ఏయే కోర్సులుండాలి, ఎలాంటి కరిక్యులమ్ అందుబాటులో ఉండాలనే విషయాలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించాలన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు లభించేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులను నిర్వహించాలనే విషయాన్ని కూడా ముందుగానే అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా? ప్రభుత్వమే బాధ్యతలు చేపట్టాలా? లేదా మరేదైనా విధానాన్ని అనుసరించాలా? అనే అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణుడైన కన్సల్టెంట్‌ను నియమించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ ఏర్పాటు వ్యవహారాల పర్యవేక్షణకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్ట్‌మెంట్‌గా ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఐటీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం స్పెషల్ సెక్రటరీ



అజిత్‌రెడ్డి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ చైర్మన్ సతీశ్‌రెడ్డి, భారత్ బయోటెక్ హరిప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి, ఐ ల్యాబ్స్ చైర్మన్ శ్రీనిరాజు తదితరులు పాల్గొన్నారు.

**నేడు పాలమూరు ప్రాజెక్టులపై సీఎం సమీక్ష**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటికే ప్రజాప్రతినిధులతో రెండు దఫాలుగా మంత్రుల స్థాయిలో సమీక్షలు జరగ్గా.. మంగళవారం మహబూబ్‌నగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. సీఎం సమీక్ష ఏర్పాట్లపై సోమవారం జలసౌధలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు.. నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్‌తో సమావేశమయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కొత్తగా చేపట్టే, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల వివరాలను ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు.

# మట్టి గణపతిని పూజిద్దాం

## ఏపీ డిప్యూటీ సీఎం, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్

### త్వరలోనే వినాయకచవితి

### నేడు మంగళగిరిలో పవన్‌ను కలిసిన ప్రకృతి ప్రేమికుడు విజయ్ రామ్

### ప్లాస్టిక్ వాడకం తగ్గించడంపై సూచన

త్వరలో వినాయక చవితి పర్వదినం రానున్న నేపథ్యంలో, అందరూ మట్టి గణపతినే పూజించాలని ఏపీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇవాళ పర్యావరణ ప్రేమికుడు, ప్రకృతి వ్యవసాయ నిపుణుడు విజయ్ రామ్ మంగళగిరిలో మంత్రి పవన్ కల్యాణ్ నివాసానికి విచ్చేశారు. పవన్ కల్యాణ్ తో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, త్వరలో వినాయక చవితి రాబోతోందని, ఈ వేడుకల్లో మట్టి గణపతి ప్రతిమలను పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అంతేకాకుండా, జల కాలుష్యాన్ని కూడా అరికట్టవచ్చని తెలిపారు. మట్టి గణపతికి పూజలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అభిప్రాయపడ్డారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలనే ఉపయోగించేలా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించినట్టు పవన్ వెల్లడించారు. ఇక, దేవాలయాల్లో ప్రసాదాలను బటర్ పేపర్ తో చేసిన కవర్లలో అందిస్తున్నారని, అయితే బటర్ పేపర్ వినియోగాన్ని తగ్గించాలని నిపుణులు చెబుతున్నారని వివరించారు. బటర్ పేపర్ కవర్ల స్థానంలో చిన్నపాటి తాటాకు బుట్టలు, ఆకులతో చేసిన దొన్నెలు వాడాలని సూచించారు. వాటి వ్యర్థాల నిర్వహణ కూడా సులభమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వీటి వినియోగాన్ని పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న ఆలయాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించబోతున్నామని వెల్లడించారు. కాగా, ప్రకృతి వ్యవసాయ నిపుణుడు విజయ్ రామ్ ఇవాళ పవన్ ను కలిసిన సందర్భంగా... ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు అవసరమైన సూచనలు చేశారు. పర్యావరణానికి హాని కలిగించని వస్తువుల వినియోగంపై తన ఆలోచనలు పంచుకున్నారు. అంతేకాదు, ప్రకృతి సేద్యం విధానంలో పండించిన గోవింద భోగ్, రత్న చోడి, మాప్పిళ్లై సాంబ తదితర బియ్యం రకాలను కూడా పవన్ కు చూపించారు.



# కడప నుంచే కాంగ్రెస్ జెండాఎగరేద్దాం

అమరావతి, జూలై 8 : 'కాంగ్రెసకు దెబ్బ తగిలిన కడప జిల్లా నుంచే జెండా ఎగురవేద్దాం.. ఉప ఎన్నిక వస్తుందని ప్రచారం జరుగుతోంది.. వస్తే షర్మిల తరఫున ఊరూరా తిరిగే బాధ్యత నాదే..' అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆంధ్రలో ప్రతిపక్షం లేదని, ప్రజల తరఫున ఆ పాత్ర పోషించేది పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాత్రమేనని తెలిపారు. ఆమెకు తోడుగా, ఏపీలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా తాము ఉంటామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీరెండు కళ్లుగా పాలించి రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది అభిమానులను సంపాదించుకున్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని పదిహేనేళ్లుగా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని చెప్పారు. మాజీ సీఎం వైఎస్ 75వ జయంతిని పురస్కరించుకుని సోమవారమిక్కడ మంగళగిరిలోని సి.కె. కన్వెన్షన్‌లో పీసీసీ సభ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి తన మంత్రివర్గ సహచరులతో కలిసి వచ్చిన రేవంత్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని ఎద్దేవాచేశారు. రాష్ట్రంలో సర్పంచ్‌ను కూడా గెలిపించుకోలేని స్థితిలో కాంగ్రెస్ ఉన్నప్పుడు ముళ్లబాటను ఎంచుకున్న షర్మిల.. 1999లో తన తండ్రి ప్రతిపక్ష నేతగా పోరాడిన స్ఫూర్తితో ఏపీ ప్రజల తరఫున కొట్లాడతారని అన్నారు. 1984లో పోరాటం మొదలు పెట్టిన వైఎస్ 2004లో సీఎం అయ్యారని, తండ్రిని కోల్పోయి అనివార్య పరిస్థితుల్లో 2009లో రాజకీయ ప్రవేశం చేసిన షర్మిల 2029లో ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. రాహుల్‌ను



ప్రధాని చేయాలన్న వైఎస్ ఆశయానికి అనుగుణంగా పనిచేస్తున్న పీసీసీ అధ్యక్షురాలికి అడుగడుగునా తాము తోడుంటామన్నారు. 2007లో శాసనమండలిలో మొదటిసారి అడుగు పెట్టిన తాను ముందు రోజు రాత్రంతా ప్రజా సమస్యలపై ప్రిపేరై మరుసటి రోజు ప్రస్తావిస్తే వైఎస్ ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టినప్పుడు కూడా సభలో ఉండి కొత్త వారిని ప్రోత్సహించాలంటూ తన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేవారని అన్నారు.

# మీ సోదరుడిగా మణిపూర్‌కు వచ్చా: రాహుల్ గాంధీ

ఇంఫాల్: కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సోమవారం మణిపూర్‌లో పర్యటించారు. మణిపూర్‌లో చోటుచేసుకున్న అల్లర్ల కారణంగా పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులను రాహుల్ గాంధీ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 'నేను మణిపూర్ ప్రజలకు ఒక్కటి చెప్పదల్చుకున్నాను. నేను మీ సోదరుడిగా ఇక్కడి వచ్చాను. మాణిపూర్ మళ్లీ శాంతిని పునరుద్ధరించటం కోసం మీతో కలిసి పనిచేస్తాను. మాణిపూర్ చాలా విషాదకరమైన సమస్య చోటచేసుకున్నప్పటి నుంచి ఇక్కడికి మూడుసార్లు వచ్చాను. ఇక్కడి పరిస్థితుల్లో కొంత మార్పు వచ్చినప్పటికీ.. ఆశించినంత మార్పు రాలేదు' అని రాహుల్ గాంధీ అ?న్నారు. ఇవాళ మధ్యాహ్నం ఇంఫాల్ విమానాశ్రయంలో చేరుకున్న రాహుల్ గాంధీ.. జిరిబామ్, చురచంద్‌పూర్ జిల్లాల్లోని సహాయక శిబిరాలను సందర్శించారు. మణిపూర్‌లో చోటుచేసుకున్న హింసాకాండలో బాధితులకు రాహుల్ గాంధీ పరామర్శించి మద్దతుగా నిలిచారు.



# హుజురాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరుపేద పద్మశాలి కుటుంబాలకు ఆర్థిక సహాయం

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూలై 8: హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన మరియు అనారోగ్యానికి గురైన నిరుపేద పద్మశాలి కుటుంబాలకు చేయూతనివ్వించడానికి టిఆర్పిఎస్ జిల్లా కో కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో మరియు హుజురాబాద్ టిఆర్పిఎస్ మండల కన్వీనర్ సంగెం సత్యనారాయణ గారు రాష్ట్ర టీ ఆర్ పి ఎస్ నాయకులు బూర మల్లేశం గారిని సంప్రదించడం జరిగినది. వీరి విజ్ఞప్తి మేరకు రాష్ట్ర నాయకులైన శ్రీ బూర మల్లేశం గారు ఆదివారం రోజున కాట్రపల్లి గ్రామాన్ని సందర్శించి నిరుపేదలైన ఎలాంటి జీవనాధారం లేని మూడు పద్మశాలి కుటుంబాలను గుర్తించి వారికి కోమటి రంజిత్ గారి తల్లి అయినటువంటి కోమటి రాజేశ్వరి గారికి 5000 రూపాయలు, మరియు పక్షవాతానికి గురై మంచం నుండి లేవలేని స్థితిలో ఉన్నటువంటి కోమటి కనకమ్మ గారికి 5000 రూపాయలు,చాలా రోజులుగా పక్షవాతాన్ని గురైనటువంటి సబ్బని లక్ష్మీ గారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు శ్రీ బూర మల్లేశం గారు మాట్లాడుతూ త్వరలోనే టీఆర్పిఎస్ ఎన్నికలు జరుగుతాయని పద్మశాలి కులస్తులందరినీ ఒకే సంఘం కిందకు తీసుకువచ్చి టీఆర్పిఎస్ ను బలోపేతం చేస్తామని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఒకే సంఘం ఏర్పడితే ఆ సంఘం ద్వారా మన పద్మశాలి కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా, కేంద్ర ప్రభుత్వం ద్వారా అందవలసిన నిధులు సంక్షేమ పథకాలు అందేలా టీ ఆర్ పి ఎస్ పని చేస్తుందని తెలిపారు. ఇకముందు పద్మశాలి కుటుంబాలకు నా వంతుగా నాకు చేతనైన సహాయం చేస్తానని ఎవరు అధైర్య పడవద్దు అని పద్మశాలి కులస్తుల సంక్షేమం కోసం



నిరంతరం పాటు పడతానని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం టీఆర్ఎస్ కన్వీనర్ శ్రీ ఆడిచర్ల శ్రీనివాస్ గారు జిల్లా కో కన్వీనర్ శ్రీ చిలుకమారి శ్రీనివాస్ గారు హుజరాబాద్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ,టౌన్ కన్వీనర్ ఇప్పలపల్లి చంద్రశేఖర్ ,జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ జక్కని సంజయ్ కుమార్, వీణవంక పద్మశాలి సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి రాజగోపాల్, మండల బీసీ నాయకులు పద్మశాలి కుల బంధువులు కూరపాటి రామచంద్రం,కోమటి శ్రీనివాస్, సబ్బని రమేష్ అల్లి సత్యరాజం, సబ్బని రామస్వామి, సబ్బని కుమారస్వామి చిలుకమారి రాజమౌళి భాష బత్తిని విశ్వనాథం తదితర కుల బాంధవులు పాల్గొన్నారు



# మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరం

చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ జూలై 8చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 11,12,వ వార్డులో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణను ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. వారు మాట్లా డుతూ..మహిళలకి ఉచితంగా నేర్పిస్తున్నటువంటి టైలరింగ్ తో స్వయం ఉపాధి పొందేం దుకు అవకాశం ఉంటుంది.టైలరింగ్ శిక్షణలో మంచిగా సక్సెస్ కావాలని అన్నారు ఉచి తంగా నేర్పిస్తున్నటువంటి ఈ శిక్షణ ద్వారా మహిళలకి ఉపాధి అవకాశం లభిస్తుంది. వారు కుటుంబ పోషణకు బారం కాకుండా ఉండేందుకు దోదపడతారు అని అన్నారు వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవడానికి సహకరిస్తారు అని అన్నారుఈ కార్యక్రమంలో మదర్ ఎద్యుకేషనల్ ఫౌండర్ చైర్మన్ శ్రీమతి బొజ్జ సంధ్యారాణి,నాయకులు తాడూరి పరమేష్, మరియు వార్డు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి

ఎల్కతుర్తి జులై 8 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండల కేంద్రం కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. విద్యా నేస్తం రైతు నేస్తం ఆరోగ్య నేస్తం అనే నినాదాలతో ఉన్నతమైన చదువులు చదివిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విద్య విలువలు తెలుసు కాబట్టి నిరుపేద కుటుంబాలకు మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి కాగానే ఉన్నత విద్య భారం కాకూడదని ఉచిత విద్య కార్పొరేట్ స్థాయిలో అందేలా చేసిన విద్య నేస్తం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని కొని ఆడినాడు. రైతు పండిస్తే కానీ ఒక మెతుకు మనం తినలేని పరిస్థితి అలాంటి రైతు అప్పుల పాలే కష్టాల్లో ఉంటే కట్టలేని అప్పులకు బ్యాంకుల నుండి ఒత్తిడి వస్తే తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న రైతులు ఎందరో ఉన్నారని అలాంటి రైతులకు మరోసారి ఆత్మహత్యలు జరగకుండా రైతుల కండ్లల్లో సంతోషం ఉండాలని ఏకకాలంలోనే రైతులు తీసుకున్నటువంటి అప్పులను రుణమాఫీ చేసిన రైతు నేస్తం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎంతోమంది నిరుపేదలు ఆరోగ్య సమస్యలు వస్తే వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ప్రాణాలు కోల్పోతే మరోసారి ఏ ఒక్క నిరుపేదలకు అనారోగ్యంతో చనిపోకూడదని ఉద్దేశంతో తను చదువుకున్న వైద్య వృత్తి ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అధిక ఫీజులు భరించలేని స్థితిలో చూసినటువంటి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి పేదవానికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలని సంకల్పంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి మారుమూల ప్రాంతాలనుండి కూడా ఏ సమయంలోనైనా పట్టణాలకు చేరువేసే విధంగా 108 వాహనాలను మరియు 104 వాహనాలను గ్రామాలలో ఉండే వృద్ధులకు వారి వద్దకే సేవలు అందించడం కోసము ప్రవేశపెట్టి వైద్య నేస్తంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జనాల హృదయాల్లో చెరగని చిరునామాగా నిలిచారు.. జలయజ్ఞం పేరుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరువు ప్రాంతాలుగా ఉన్నటువంటి ప్రాంతాలను గుర్తించి సస్యశ్యామలంగా కాలువల ద్వారా ఎత్తిపోతల పథకాల పేరుతో గోదావరి తీరం నుండి ఎత్తు ప్రాంతంకు ఆడి నుండి మరో ప్రాంతానికి పంపుల ద్వారా ఆ చుట్టుపక్కల ప్రాంతాలకు నీరు



అందిస్తూ అక్కడి నుండే మరో ప్రాంతానికి చేరవేసి కరువుగా ఉన్నటువంటి భూములను పచ్చదనంతో నింపి రైతుల కండల్లో ఆనందాన్ని నింపిన జలయజ్ఞుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని తను ముఖ్యమంత్రిగా ఉన్నత కాలము రాష్ట్రంలో ఉండే పేదలకు విద్య వైద్యము సాగుకు నీ రు అందించాలని సంకల్పంతో పాటు మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని పేదలకు అందించాలని అహర్నిశలు కృషి చేసిన మహనీయులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి కొని ఆడినారు.. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు సంతాజి సింగిల్ విండో మాజీ చైర్మన్ హెూలీ రాజేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల శ్రీకాంత్ (బక్కి )ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ కుమార్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు వెంకటేష్ స్వరూప సింగిల్ విండో డైరెక్టర్ సూరయ్య కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ డాక్టర్ బొల్లెపోగు రమేష్ చల్లూరి వేణు మాజీ వార్డ్ మెంబర్ గోడిశాల వినయ్ కోరే పున్నం ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్ కడారి రమేష్ రాజిరెడ్డి కుమారస్వామి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# దివంగత నేత వైఎస్ జయంతి వేడుకలు

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూలై 8:హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ వొడితల ప్రణవ్ గారి ఆదేశాల మేరకు సోమవారం రోజు హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి 75వ జయంతి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులు మరియు మహిళా నాయకురాల్లు పాల్గొన్నడం జరిగింది



# అంబేద్కర్ స్టేడియంలో, జిల్లా యువజన, క్రీడా శాఖలో జరుగుతున్న అక్రమాలు చర్యలు తీసుకోవాలి.

## అక్రమార్కులకు అండగా ఉన్న డీవైఎస్ ఓ శ్రీకాంత్ రెడ్డి నీ తొలగించాలి.

జన సముద్రం న్యూస్ కరీంనగర్ జూలై 8:అంబేద్కర్ స్టేడియంలో, జిల్లా యువజన, క్రీడా శాఖలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, అక్రమార్కులకు సహకారం చేస్తున్న డీవైఎస్ ఓ శ్రీకాంత్ రెడ్డి నీ తొలగించాలని , ఇందులో తప్పుడు పద్ధతిలో ఉద్యోగం పొందిన ఉద్యోగుల పై చర్యలు తీసుకోవాలని ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ జిల్లా యువజన, క్రీడా శాఖ పరిధిలో అంబేద్కర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, స్పోర్ట్స్ స్కూల్లు కరీంన గర్ లో పూర్తిగా అవినీతి అక్రమాలు జరుగుతున్న డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి చూసి చుడనట్లు, వారికీ అన్నిరకలుగా సహకారం వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అక్రమాలపై చర్యలు తీసుకోకుంటే నాలుగు రోజుల్లో అంబేద్కర్ స్టేడియం ముందు ఆందోళన, ధర్నా చేస్తామని హెచ్చరించారు. స్విమ్మింగ్ పూల్ కు వచ్చేవారి నుండి డబ్బులు తీసుకొని కూడా రషీదులు ఇవ్వడం లేదని విమర్శించారు. అంబేద్కర్ స్టేడియంలో నైట్ వాచ్ మెన్ గా కొన్ని సంవత్సరాలుగా పనిచేసిన వెంకట్ స్వామి ఇది వరకు సంవత్సరానికి పైగా స్పోర్ట్స్ స్కూల్లో నైట్ వాచ్ మెన్ చేయిస్తున్నారు. జీతం మాత్రం స్టేడియం నుంచి అంది స్తున్నారు. ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారం చేస్తున్నారు. స్విమ్మింగ్ పూల్ లో పనిచేసే సుధాకర్ ను డీవైఎస్ ఓ శ్రీకాంత్ రెడ్డి తన వ్యక్తిగత అటెండర్ గా వాడుకుంటున్నారని విమర్శించారు. బదిలీపై వెళ్లిన డీవైఎస్ రాజవీరు ఇక్కడున్నప్పుడు తన తమ్ముడు మరియు బామ్మర్ది కొడుకు స్విమ్మింగ్ పూల్ ల్లో, కోచింగ్ హెల్పర్ గా నియమించుకున్నాడు. అంబేద్కర్ స్టేడియంలో పనిచేసే ఉద్యోగులు ఒక రెండు కుటుంబాలకు సంబంధించిన వారే ఉన్నారని విమర్శించారు. అటెండర్ రాజ్ కుమార్



తమ్ముడు కె.చంద్ర శేఖర్ , మరో వ్యక్తి అనిల్ కుమార్ స్విమ్మింగ్ పూల్ ఫీజులు వసూలు చేస్తున్నారు. బి. వెంకట్ స్వామి కుమారుడు బి అనిల్ కుమార్ సెక్షన్ ఫిల్టర్ ఆపరేటర్ పని చేయడం జరుగుతుంది. ఇతను ఇష్టానుసారంగా డ్యూటీ చేస్తాడు. ఇప్పటికైనా అధికారులు విరిపై చర్యలు తీసుకోగలరు. టి సుధాకర్ కు ఎలాంటి అర్హతలు లేకున్నా నియమించుకున్నారు, గతంలో స్పోర్ట్స్ స్కూల్ అమ్మాయిలను పట్ల అసభ్యంగా ప్రవర్తించినడని, అప్పటి డీవైఎస్ అశోక్ సార్ ఇతని తొలగించారు. కానీ ఇప్పుడు మళ్లీ సుధాకర్ నియమించుకున్నారు. ఈ రకంగా అంబేద్కర్ స్టేడియంలోని జిల్లా యువజన, క్రీడా శాఖ మరియు స్పోర్ట్స్ స్కూల్లో అంత కుటుంబ సభ్యుల పాలన నడుస్తున్నదని విమర్శించారు.

# సమస్యలు తెలుసుకునేందుకు పల్లే నిద్ర

జనసముద్రం ప్రతినిధి జులై 8, మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో గల నర్సాపూర్ గ్రామంలో పోలీసులు రాత్రి బస చేశారు. మాదారం అదనపు ఎస్ఐ తిరుమల మాట్లాడుతూ ఆదివారం రోజున రాత్రి సమయంలో సిపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోలీసు కళాబృందం చే మూఢనమ్మకాలు, సైబర్ క్రైమ్స్, ఈవ్ టీజింగ్, గంజాయి మత్తు పదార్థాలపై గ్రామస్తులకు ఆట,పాటల రూపంలో అర్థమయ్యేలాగా వివరించామని నైట్ హాల్ట్ లో భాగంగా పల్లెనిద్ర చేస్తూ గ్రామస్తులతో మమేకమై ఉన్న సమస్యలు వాటి పరిష్కారాల పై చర్చించామని ఏ సమస్యకు ఎవరి దగ్గరికి వెళ్లాలి ఏ అది కారిని కలవాలి ఏ విధంగా పరిష్కరించుకోవాలని వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో తాండూర్ ఎస్సై కిరణ్, కానిస్టేబుల్లు, సిబ్బంది సెక్రటరీ సాహెదుల్ల, పాల్గొన్నారు.



# వెంకటరమణ గారి జ్ఞాపకార్థము మధ్యాహ్నం భోజనానికి ప్లేట్లు ఇవ్వడం

కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్ లక్ష్మీదేవి పల్లి మండలం పరిధిలో ఎంపీపీ ఎస్ మైలారం పాఠశాల యందు ఈరోజు మైలారం గ్రామస్తులైనభైరబోయిన వెంకటరమణ గారి జ్ఞాపకార్థం వారి కుమారులు సతీష్ కుమార్ గారు, .సంతోష్ కుమార్ గారు పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ప్లేట్లు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యా యులు మోహన్ లాల్ గారు ఉపాధ్యాయులు వి సరియా, ప్రసూన రాణి గారు గ్రామస్తులు బొబ్బాల రమేష్ గారు, జుతూ శ్రీను గారు, విజయకుమార్ గారు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు




# రాష్ట్రస్థాయి టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన అక్షయ స్కూల్ విద్యార్థులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మండల కేంద్రం లోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లాస్థాయి టైక్వాండో, ఛాంపియన్ షిప్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక అయినట్లుగా, మండలంలోని ఆర్న కొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ తమ్మడి కనుక రాజు తెలిపారు. జిల్లా స్థాయి టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన ఆర్న కొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు జి. వర్షిని, జి. సిరి చందన, ఏ. మనస్విని, డి. సాయి హర్ష, బి. కుమారస్వామి, సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులు పి. సాత్విక్, సిహెచ్. యశ్వంత్, కుమార్, బ్రాన్జ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు జి. రిషి రామ్, టి. మనోక్షిత్ ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో మెడల్స్ సాధించి, రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ తమ్మడి కనుక రాజు, ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి లు ప్రత్యేకంగా అభినందించారు.



# వైయస్సార్ జయంతి సందర్భముగా ఆర్నకొండలో విగ్రహం వద్ద నివాళి అర్పించి జిలేబి పంపిణీ చేసిన నాయకులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సంబోజి సునీల్, కాట్న పెల్లి మాజీ ఎంపిటిసి కట్టెకోలతారా లక్ష్మణ్, చొప్పదండి సోషల్ మీడియా ప్రచారణ కార్యదర్శి కళ్యాణం శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు ఈకార్యక్రమం ఆయన చేసిన సేవలు గురించి స్మరిస్తూ తెలియజేశారుఅర్నకొండ చౌరస్తాలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకొని చిరస్థాయిగా నిలిచిన దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్నారని అన్నారు. పేద ప్రజల ఆరోగ్య విషయంలో కోటాను కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజల జీవితాలను, ఆరోగ్యాలను కాపాడిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. అనేక అభివృద్ధి సంస్కరణలు, రాజకీయ సంస్కరణలు తీసుకువచ్చారని, పేద ప్రజల గుండెల్లో గూడుకట్టుకొని తను భౌతికంగా మరణించినా ఇంకా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఏకైక వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల అడుగుజాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు ముందుకు సాగాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# పెద్ద పాపయ్య పల్లె మాజీ ఎంపీటీసీ కి పరామర్శ

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూలై 8:హుజురాబాద్ మండలం పెద్దపాపయ్య పల్లి గ్రామ మాజీ ఎంపిటిసి వైద్యుల శిరీష ముకుంద రెడ్డి తండ్రి గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజక వర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి మనోధైర్యం కల్పించారు.కార్య క్రమం లో చల్లూరి సమ్మయ్య,కొక్కుల రవీందర్,కొల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన పంచాయితీ కార్యదర్శి గుడి మనోహర్ రెడ్డి రోడ్డు ప్రమాదం లో గాయపడిన విషయం తెలుసుకున్న ప్రణవ్ బాబు మనోహర్ గారి ఇంటికి వెళ్లి ప్రమాదం జరిగిన విషయం పై అరా తీసారు.

# ఘనంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి



ఎల్కతుర్తి జులై 8 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండల కేంద్రం కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. విద్యా నేస్తం రైతు నేస్తం ఆరోగ్య నేస్తం అనే నినాదాలతో ఉన్నతమైన చదువులు చదివిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విద్య విలువలు తెలుసు కాబట్టి నిరుపేద కుటుంబాలకు మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి కాగానే ఉన్నత విద్య భారం కాకూడదని ఉచిత విద్య కార్పొరేట్ స్థాయిలో అందేలా చేసిన విద్య నేస్తం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని కొని ఆడినాడు. రైతు పండిస్తే కానీ ఒక మెతుకు మనం తినలేని పరిస్థితి అలాంటి రైతు అప్పుల పాలే కష్టాల్లో ఉంటే కట్టలేని అప్పులకు బ్యాంకుల నుండి ఒత్తిడి వస్తే తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న రైతులు ఎందరో ఉన్నారని అలాంటి రైతులకు మరోసారి ఆత్మహత్యలు జరగకుండా రైతుల కండ్లల్లో సంతోషం ఉండాలని ఏకకాలంలోనే రైతులు తీసుకున్నటువంటి అప్పులను రుణమాఫీ చేసిన రైతు నేస్తం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎంతోమంది నిరుపేదలు ఆరోగ్య సమస్యలు వస్తే వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ప్రాణాలు కోల్పోతే మరోసారి ఏ ఒక్క నిరుపేదలకు అనారోగ్యంతో చనిపోకూడదని ఉద్దేశంతో తను చదువుకున్న వైద్య వృత్తి ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అధిక ఫీజులు భరించలేని స్థితిలో చూసినటువంటి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి పేదవానికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలని సంకల్పంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి మార్మూల ప్రాంతాలనుండి కూడా ఏ సమయంలోనైనా పట్టణాలకు చేరువేసే విధంగా 108 వాహనాలను మరియు 104 వాహనాలను గ్రామాలలో ఉండే వృద్ధులకు వారి వద్దకే సేవలు అందించడం కోసము ప్రవేశపెట్టి వైద్య నేస్తంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జనాల హృదయాల్లో చెరగని చిరునామాగా నిలిచారు.. జలయజ్ఞం పేరుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరువు ప్రాంతాలుగా ఉన్నటువంటి ప్రాంతాలను గుర్తించి సస్యశ్యామలంగా కాలువల ద్వారా ఎత్తిపోతల పథకాల పేరుతో గోదావరి తీరం నుండి ఎత్తు ప్రాంతంకు ఆడి నుండి మరో ప్రాంతానికి పంపుల ద్వారా ఆ చుట్టుపక్కల ప్రాంతాలకు నీరు అందిస్తూ అక్కడి నుండే మరో ప్రాంతానికి చేరవేసి కరువుగా ఉన్నటువంటి భూములను పచ్చదనంతో నింపి రైతుల కండల్లో ఆనందాన్ని నింపిన జలయజ్ఞుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని తను ముఖ్యమంత్రిగా ఉన్నత కాలము రాష్ట్రంలో ఉండే పేదలకు విద్య వైద్యము సాగుకు నీ రు అందించాలని సంకల్పంతో పాటు మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని పేదలకు అందించాలని అహర్నిశలు కృషి చేసిన మహనీయులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి కొని ఆడినారు.. ఈ కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు సంతాజి సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల శ్రీకాంత్ (బక్కి )ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు వెంకటేష్ స్వరూప సింగిల్ విండో డైరెక్టర్ లోకిని సూరయ్య కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ డాక్టర్ బొల్లెపోగు రమేష్ చల్లూరి వేణు మాజీ వార్డ్ మెంబర్ గోడిశాల వినయ్ కోరే పున్నం ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్ కడారి రమేష్ రాజిరెడ్డి కుమారస్వామి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు.



జనసముద్రం న్యూస్.హుస్నాబాద్ జులై 8:కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డిఎల్కతుర్తి మండల కేంద్రం కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.విద్యా నేస్తం రైతు నేస్తం ఆరోగ్య నేస్తం అనే నినాదాలతో ఉన్నతమైన చదువులు చదివిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విద్య విలువలు తెలుసు కాబట్టి నిరుపేద కుటుంబాలకు మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి కాగానే ఉన్నత విద్య భారం కాకూడదని ఉచిత విద్య కార్పొరేట్ స్థాయిలో అందేలా చేసిన విద్య నేస్తం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని కొని ఆడినాడు.రైతు పండిస్తే కానీ ఒక మెతుకు మనం తినలేని పరిస్థితి అలాంటి రైతు అప్పుల పాలే కష్టాల్లో ఉంటే కట్టలేని అప్పులకు బ్యాంకుల నుండి ఒత్తిడి వస్తే తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న రైతులు ఎందరో ఉన్నారని అలాంటి రైతులకు మరోసారి ఆత్మహత్యలు జరగకుండా రైతుల కండ్లల్లో సంతోషం ఉండాలని ఏకకాలంలోనే రైతులు తీసుకున్నటువంటి అప్పులను రుణమాఫీ చేసిన రైతు నేస్తం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎంతోమంది నిరుపేదలు ఆరోగ్య సమస్యలు వస్తే వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ప్రాణాలు కోల్పోతే మరోసారి ఏ ఒక్క నిరుపేదలకు అనారోగ్యంతో చనిపోకూడదని ఉద్దేశంతో తను చదువుకున్న వైద్య వృత్తి ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అధిక ఫీజులు భరించలేని స్థితిలో చూసినటువంటి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి పేదవానికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలని సంకల్పంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి మార్మూల ప్రాంతాలనుండి కూడా ఏ సమయంలోనైనా పట్టణాలకు చేరువేసే విధంగా 108 వాహనాలను మరియు 104 వాహనాలను గ్రామాలలో ఉండే వృద్ధులకు వారి వద్దకే సేవలు అందించడం కోసము ప్రవేశపెట్టి వైద్య నేస్తంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జనాల హృదయాల్లో చెరగని చిరునామాగా నిలిచారు.జలయజ్ఞం పేరుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరువు ప్రాంతాలుగా ఉన్నటువంటి ప్రాంతాలను గుర్తించి సస్యశ్యామలంగా కాలువల ద్వారా ఎత్తిపోతల పథకాల పేరుతో గోదావరి తీరం నుండి ఎత్తు ప్రాంతంకు ఆడి నుండి మరో ప్రాంతానికి పంపుల ద్వారా ఆ చుట్టుపక్కల ప్రాంతాలకు నీరు అందిస్తూ అక్కడి నుండే మరో ప్రాంతానికి చేరవేసి కరువుగా ఉన్నటువంటి భూములను పచ్చదనంతో నింపి రైతుల కండల్లో ఆనందాన్ని నింపిన జలయజ్ఞుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని తను ముఖ్యమంత్రిగా ఉన్నత కాలము రాష్ట్రంలో ఉండే పేదలకు విద్య వైద్యము సాగుకు నీరు అందించాలని సంకల్పంతో పాటు మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని పేదలకు అందించాలని అహర్నిశలు కృషి చేసిన మహనీయులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి కొని ఆడినారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు సంతాజి సింగిల్ విండో మాజీ చైర్మన్ హెూలీ రాజేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఐ వై సి నాయకులు హుస్నాబాద్ ఎర్రోళ్ల చైతన్య యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ మండా సుమన్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ కుమార్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు వెంకటేష్ స్వరూప సింగిల్ విండో డైరెక్టర్ సూరయ్య కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ డాక్టర్ బొల్లెపోగు రమేష్ చల్లూరి వేణు మాజీ వార్డ్ మెంబర్ గోడిశాల వినయ్ కోరే పున్నం ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్ కడారి రమేష్ రాజిరెడ్డి కుమారస్వామి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దేవరకొండ లో ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

## విద్యార్థి శక్తి జాతీయ శక్తి : ఎ బి వి పి దేవరకొండ శాఖ



జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జులై :8అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నగరంలోని పాఠశాల విద్యార్థులు కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని భరతమాత నినాదాలతో తాటి కోల్ ఎక్స్ రోడ్ నుండి బస్టాండ్ వరకు ఘనంగా ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ గారు మాట్లాడుతూ విద్యార్థి శక్తి – జాతీయ శక్తి అంటూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ఓం ప్రకాష్ బెహల్ అనే ఒక ప్రొఫెసర్ నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా నిలిచింది ఏబీవీపీ దేశం కోసం ఎన్నో ఉద్యమాలు చేసింది మన దేశం లోకి అక్రమంగా చొరబడుతున్న బాంగ్లాదేశ్ ఉగ్రవాదులను మనదేశంలో అడుగుపెట్టకుండా చేసింది మరియు ఈ యొక్క భారతదేశాన్ని ఇండియా అని పిలుస్తుండగా ఇది ఇండియా కాదు భారతదేశమంటూ ఏబీవీపీ తెలియజేసింది అంతేకాదు మన దేశంలో ఉన్న కాశ్మీర్ లోని లాల్ చౌక్ లో పాకిస్తాన్ తీవ్రవాదులను ఎదురొడ్డి జాతీయ జెండాని ఎగరవేసిన ఘనత అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ది అని అన్నారు లక్షలాది మంది విద్యార్థులతో క్షణం క్షణం మా కణం కణం భరతమాత కి సమర్పణం అంటూ దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయని మరో ఆర్మీ సైన్యంలా పని చేసే కార్యకర్తలు ఏబీవీపీ కార్యకర్తలు అని అన్నారు తెలంగాణలో జాతీయ జెండా కోసం బలిదానమైన ఏబీవీపీ నాయకుడు ఏచూరి శ్రీనివాస్ మరియు నెల్లూరు లో జరిగిన రాష్ట్ర మహాసభలలో జై తెలంగాణ అనే నినాదంతో ఆ యొక్క నినాదాన్ని ఎజెండాగా పెట్టుకొని తెలంగాణ మరియు ఆంధ్ర ప్రాంతంలో ఏబీవీపీ ప్రత్యేక తెలంగాణ కోసం ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. ఎంతోమంది దేశభక్తి దేయనిష్ట పెంపొందిస్తూ ప్రతి సంవత్సరం ఎంతోమంది కొత్త విద్యార్థులు స్వాగతిస్తూ దేశంలో ఒక స్టూడెంట్ ఆర్మీల తయారు చేసే సంస్థ మన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో యలమల గోపీచంద్ నగర కార్యదర్శి లింగాల రాకేష్, నగర జాయింట్ సెక్రెటరీ అంకురి శ్రీకాంత్, ఈశ్వర్, సోషల్ మీడియా యలమల హేమ సుందర్, ఎం కె ఆర్ కళాశాల అధ్యక్షుడు దామోజీ అమితేష్, సైదులు, సిద్దు, భరత్, శివ, మహేందర్, మారుతి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - తాసిల్దార్ తోట సూర్యనారాయణ.



జన సముద్రం న్యూస్ ,పినపాక, జులై 8.

గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప ప్రజలు ప్రయాణం చేయొద్దని పినపాక తహసీల్దార్ సూర్య నారాయణ తెలిపారు. పోలీస్, రెవెన్యూశాఖ, పంచా యతీ రాజ్ శాఖ అధికారులు అందుబాటులో ఉండ ేలా అప్రమత్తం చేయడం జరిగిందని వాగులు, చెరువుల దగ్గరికి ఎవరు వెళ్ళవద్దన్నారు. మండల పరిధి లో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని అధికారులకు సూచించామని తెలిపారు. మండలంలో ఎక్కడైనా వరద ఉధృతితో రోడ్లు తెగిపోయిన, ఉధృతంగా ప్రవహించిన అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, గ్రామపంచాయతీలలో స్పెషల్ అధికారులు ఎప్పటికప్పుడు వరద ఉధృతి గురించి తెలుసుకోవాలని సూచించారు.గ్రామాలలో మట్టితో కట్టిన పురాతన ఇండ్ల గురించి తెలుసు కుని, ఇండ్లు కూలే ప్రమాదంలో ఉంటే రెవెన్యూ అధికారుల సహకారంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.రాబోయే 24 గంటల్లో భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని సూచించారు.వాగులు , రోడ్లు, బ్రిడ్జి పై నుండి వెళుతున్న నీటి ప్రవాహాన్ని దాటే ప్రయత్నం చేయవద్దని, ఎవ్వరు కూడా పొంగుతున్న చెరువులు ,వాగులు బ్రిడ్జిల వద్దకు వెళ్లి సెల్ఫీలు దిగవద్దని సూచించారు. పిల్లలు బయటకు వెళ్ళేటప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.




## మూడు నెలలు జంగల్ సఫారీ నిలిపివేత

జన్నారం మండల విలేఖరి, జనసముద్రం న్యూస్, జులై 8కవ్వాల్ అభయారణ్యంలో మూడు నెలల పాటు పర్యాటకులకు జంగల్ సఫారిని నిలిపివేశామని అటవీశాఖ అధికారులు వెల్లడించారు. సోమవారం సాయంత్రం వారు మాట్లాడుతూ కవ్వాల్ అభయారణ్యంలో వన్యప్రాణులు ఎదకు రావడంతో వాటికి ఇబ్బంది కలగకుండా జంగల్ సఫారిని నిలిపివేయడం జరిగిందన్నారు. జులై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు జంగల్ సఫారీ ఉండదని ఈ విషయాన్ని పర్యాటకులు గమనించాలని వారు కోరారు. అక్టోబర్ 1 నుండి జంగల్ సఫారిని పునరుద్ధరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు ఉన్నారు.



## మరపురాని మహానేత డాక్టర్.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి: సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.

జనసముద్రం న్యూస్ ,కరకగూడెం, జులై 8.కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జననేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్.వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగ చిత్రపటానికి పూలు వేసి మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఎప్పుడు చిరస్థాయిగా ఉండిపోయే వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ప్రతి పేదవాడి గుండె చప్పుడు బాగా తెలిసిన వ్యక్తి, తెలుగు వారి బ్రాండ్ అంబాసిడర్, తెలుగు జాతి ఉన్నంతకాలం చరిత్రలో నిలిచిపోతారన్నారు.ఇందిరమ్మ తర్వాత ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రిగా రెండుసార్లు బాధ్యతలు స్వీకరించి తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికి చెరగని ముద్ర వేసుకున్నారు. సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకొని ఆ కష్టాలనే సంక్షేమ పథకాలుగా రూపుదిద్ది ఎంతో మంది అభిమానాన్ని సంపాదించుకొని ప్రజల గుండె చప్పుడు అయ్యారన్నారు.ఆ మహానాయకుడు భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయాయని, ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శమయ్యాయని ప్రశంసలు కూడా అందు కుంటున్నాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అత్తే సారయ్య, భూక్య అర్జున్ , బరపటి వెంకన్న, పూజారి వెంకన్న, ఏళ్ళబోయిన సత్యం,దొంతు మల్లయ్య, రాజేం దర్, జాడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి స్థలాలు కేటాయించాలని తహసీల్దార్ కు

## వినతి పత్రం - "సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్" సభ్యులు.

జన సముద్రం న్యూస్, పినపాక ,జూలై 8.పినపాక మండల పరిధిలో ఎన్నో సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిని కొనసాగిస్తూ, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సఫలీకృతులైన "సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్" జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పినపాక తహసీల్దార్ తోట సూర్యనారాయణకు వినతి పత్రం సోమవారం అందజేశారు.ఈ సందర్భంగ మాట్లాడుతూ పినపాక మండలంలో మొట్టమొదటిసారి రిజిస్ట్రేషన్ కలిగిన ఏకైక ప్రెస్ క్లబ్ (64/2022) "సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్" అని, నిత్యం ప్రజలలోనే ఉంటూ తమ బాధ్యతలను నెరవేరుస్తున్నామని తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని పినపాక తహసీల్దార్ సూర్యనారాయణను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్ట వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గోడిశాల యోగి, ప్రధాన కార్యదర్శి తోకల శంకర్, ట్రెజరర్ యాకన్న, గౌరవ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, కొంపెల్లి నాగేష్, దిలీప్, గుమాస్ వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీనివాసరావు, రాజశేఖర్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల

## ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి వేడుకలు.

### బయ్యారం క్రాస్ రోడ్లో వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు.

### పోడేం వీరయ్యకు అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ నియామకం పట్ల హర్షం .

జనసముద్రం న్యూస్ ,పినపాక, జులై 8.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే రెండు రాష్ట్రాలు సుభిక్షంగా విరాజిల్లుతున్నాయని కాంగ్రెస్ పార్టీ పినపాక మండలం అధ్యక్షులు గోడిశాల రామనాధం అన్నారు. సోమవారం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బయ్యారం క్రాస్ రోడ్ లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 108, ఆరోగ్య శ్రీ, మహిళలకు పావలా వడ్డీకే రుణాలు, ఆసరా పెన్షన్లు, ఫీజ్ రియంబర్స్ మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతీ ఒక్కరి గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరిట వైయస్సార్ చూపిన బాటలోనే సంక్షేమం దిశగా సాగుతుందన్నారు. అనంతరం డిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోడేం వీరయ్యకు రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మిఠాయిలు పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పినపాక వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు యాలం బుజ్జిబాబు, మండల సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకట్రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తాళ్లూరి కాంతారావు, గంజాయి మారయ్య, చిట్టీమల్ల సతీష్, మీరా సాహెబ్ పాల్గొన్నారు.



# ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

## -మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.08,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గూడూరు టోల్ ప్లాజా వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,గోలి పింగల్ రెడ్డి,గూడూరు నిఖిల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,చెరుకు అచ్చయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ ఎంపిపి టంటం లక్ష్మయ్య,మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, మాజీ ఎంపిటిసిలు బండారు ఆగమయ్య గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్,వనం శ్రీశైలం గౌడ్,దండెం ప్రభాకర్,బెండ ప్రవీణ్,చింతల శ్రీనివాస్ రెడ్డి,పంజాల శ్రీనివాస్ గౌడ్,బింగి శ్రీనివాస్,గూడూరు నిఖిల్ రెడ్డి,ఆలేటి రామ్ కొండల్,రాజేందర్ నాయక్,దూడల మధు,సోమ శివకుమార్,ఉప్పలంచి శ్రీకాంత్,పొగాకు వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీత్ల పండుగ నీ సెలవు రోజు ప్రకటించాలి

## కలెక్టర్ ను కోరిన బోడ రమేష్ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 8 ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడా రమేష్ నాయక్సీత్ల పండుగ రోజు శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం అందజేస్తూ ప్రతి సంవత్సరం జులై ఆషాడమాసం పెద్ద పూసాల కార్తె మొదటి మంగళవారం రోజున గిరిజన లంబాడి సోదరులందరూ. సీత్ల పండుగ జరుపుకోవాలని ఉద్దేశంలో రేపు గిరిజన లంబాడి సోదరులతోపాటు గిరిజన లంబాడి విద్యార్థులకు ఐచ్ఛిక సెలవు రోజు ప్రకటించాలని కోరుతూ బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన లంబాడీల యొక్క మొదటి సాంప్రదాయ పండుగ సీత్ల పండుగ. ఈ సీత్ల పండుగ రోజు తండా పొలిమేర సరిహద్దులలో సీత్ల భవానీ తో పాటు మేరామా, తుల్జా, కేంకాళీ, హింగళి, ద్వాలంగర్, మంత్రాళ్ అనే ఏడు దేవతలు అయిన అమ్మవార్లను ప్రతిష్టించి వారి యొక్క తమ్ముడు అయిన లుంకడియా ను అమ్మవారు ఎదురుగా ప్రతిష్టించి ఆ తరువాత బెల్లం తో తయారు తీయన్నం లాప్సి తో పాటు ఉడకబెట్టిన నవధాన్యాలను వాటితో పాటు వ్యవసాయ భూములలో పండించిన ఉల్లిపాయలు పచ్చిమిర్చి ఎండుమిర్చి తదితర నిత్యావసర వస్తువులను తీసుకువచ్చి గిరిజన లంబాడి సోదరీమణులు తమ సాంప్రదాయమైన దుస్తులు అయిన పులియా గొన్ను ధరించి ఇత్తడి పళ్లెంలో సాంప్రదాయ పద్ధతిలో తీసుకొచ్చి అమ్మవార్ల ముందు సమర్పిస్తారు అక్కడ తండాకు సంబంధించిన పెద్దమనిషి పూజారిగా ఉండి ఆ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ పండుగ తంతు ముగిసేవంతవరకు పచ్చి మంచినీళ్లు ముట్టకుండా అమ్మవార్లకు ఉపవాసం ఉంటాడు ఆ తరువాత తండావాసులు తీసుకువచ్చిన కోళ్లను మేకలను పొట్టేళ్లను అమ్మవార్లకు బలిచ్చి వాటి యొక్క రక్తాన్ని పట్టి అమ్మ వార్లకు మరియు లుంకడియా కు అభిషేకం చేసి రక్తాన్ని నైవిద్యంలో కలిపి బలిచ్చిన పొట్టేళ్ల యొక్క పేగులను అమ్మవారు మరియు లుంకడియా మధ్య పరిచి తండాకు చెందిన పశువులను వాటి పైనుండి దాటించి ఆ సమయంలో కోళ్లను బలి ఇచ్చి పశువులపై పడేస్తారు వాటి పైనుండి పశువులను దాటించి తిరిగి తండాకు తోలుకెళ్తారు దీనినే " దాటుడి పండుగ " అని కూడా అంటారు. ఆ తరువాత బలిచ్చిన మాంసాన్ని వండి అమ్మ వార్లకు నైవేద్యంగా సమర్పించిన తర్వాత లాప్సి నవధాన్యాలను ఆ నైవేద్యాన్ని తండావాసులు తీసుకెళ్లి తమ పంట పొలాలలో చల్లుతారు. ఈ విధంగా తండాకు చెందిన పశు సంపద సంవత్సరం మొత్తం రోగాల బారిన పడకుండా ఉండడంతో పాటు తండాలో ఉన్నటువంటి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ సంవత్సరం ప్రారంభంలో వచ్చే మొదటి పండుగ కనుక వేసే పంటలు రోగాల బారిన పడకుండా అధిక దిగుబడి రావాలని అమ్మవార్లను కోరుకుంటారు. దీనిని " సీత్ల పండుగ " అంటారు. ఈ విధంగా సాంప్రదాయ పద్ధతిలో గిరిజన లంబాడీలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఈ పండుగను తండాలతోపాటు వివిధ పట్టణాలు, నగరాలలో ఉండే గిరిజన లంబాడీలు కూడా సీత్ల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. కావున మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా అయినందున ఈ గిరిజన జిల్లా లో ఉన్నటువంటి లంబాడి ఉద్యోగులతో పాటు విద్యార్థులకు కూడా ఐచ్ఛిక సెలవు రోజు ప్రకటించి ఈ మా యొక్క విన్నపాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ఐచ్ఛిక సెలవు రోజు ప్రకటించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా బోడ రమేష్ నాయక్ జిల్లా గిరిజన లంబాడి ప్రజలు అందరికీ సీత్ల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు



# పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జులై 7జన్నారం మండలంలోని కవ్వాల్ క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులు వానాకాలం సీజన్లో వేసిన పంటల వివరాలను నమోదు చేసుకోవాలని ఏఈఓ అక్రమ్ కోరారు. సోమవారం సాయంత్రం కవ్వాల్ క్లస్టర్ పరిధిలోని కొత్తపేట గ్రామంలో రైతుల నుండి ఆయన పంటల వివరాలను సేకరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు పండించిన పంటల వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి రైతు పండించిన పంటల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# లంబాడిపల్లిలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

## పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ రాజశేఖర్ రెడ్డి..



చిగురుమామిడి(జన సముద్రం)పేద,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు రాష్ట్రాల ప్రజలకు చేసిన సేవలు మరువలేమని, రాజశేఖర్ రెడ్డి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని లంబాడిపల్లె కాంగ్రెస్ నాయకులు, వారి అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు.కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో సోమవారం మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆమహానీయుడు ప్రవేశ పెట్టిన రైతుల రుణమాఫీ,ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీపథకం,పేద విద్యార్థులకు ఫీజు రీఎం బర్స్మెంట్, ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధులకు,వికలాంగులకు పెన్షన్లు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి లేని లోటును ఎవరు పూర్చలేరని వారి అభిమానులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్,కాంగ్రెస్ పార్టీజిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కాటం సంజీవరెడ్డి,కాటం సంపత్ రెడ్డి,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు వంగాల రాఘవరెడ్డి,సీనియర్ నాయకులు పింగళిసంపత్ రెడ్డి, చందబోయిన రాజు యాదవ్, బండారుపల్లి రాజు,అనుమండ్ల కనకారెడ్డి,చందబోయిన పరశురాములు,లక్ష్మయ్య,కయ్యం మహేందర్,హనుమండ్ల కనకారెడ్డి, జంగా రమణారెడ్డి, హనుమండ్ల రాజిరెడ్డి,పందిళ్ళ రాజిరెడ్డి,కోతి కనకయ్య,పచ్చిమట్ల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# తమకు కేటాయించిన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన కురుమ సంఘం నాయకులు..

## దశాబ్దాల కాలంగా కబ్జాలో ఉంటున్నామని ఆవేదన...




చిగురుమామిడి(జన సముద్రం)తమకు కేటాయించిన ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వ్యక్తులపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసిల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు రామంచ గ్రామ కురుమ సంఘం నాయకులు ములుపాల తిరుపతి, వరగాల ఐలయ్యలు,ములుపాల కొమురయ్యలు తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో కురుమ సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ రామంచ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 455/బి/93లో గల దాదాపు 10ఎకరాల భూమిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తమ కురుమ కుల సంఘానికి కేటాయించిందని పేర్కొన్నారు. దాదాపు 5వందల మంది కుర్మ కులస్తులు గొర్రెలు,మేకలపై ఆధారపడి జీవిస్తున్న తమకు గత కాంగ్రెస్ ప్రభుత్వం మూగజీవాల పశుగ్రాసం కోసం కేటాయించిందన్నారు. ఆస్థలంలోనే తమ తాతలు ముత్తాతల సమాధుల సైతం ఉన్నాయని వాటిని ధ్వంసం చేసి తమను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రామంచ గ్రామానికి చెందిన దర్శనం రాందాసు, రాజమౌళి, పెద్ద నరసయ్యలు అకారణంగా ఆ భూమిలోకి ప్రవేశించి కబ్జా చేసేందుకు ప్రయత్నించారని కురుమ సంఘం సభ్యులు తెలిపారు. వారిని అడ్డుకొని తహసిల్దార్ కు ఫిర్యాదు చేశామని,వెంటనే విచారణ చేసి వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కురుమ సంఘం సభ్యులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం అధ్యక్షుడు ములుపాల తిరుపతి, కార్యదర్శి పెద్ది సంపత్,ములపాల కొమురయ్య, వరగాల ఐలయ్య, ములుపాల కొమురయ్య, ములుపాల నరసయ్య, చిగుర్ల రవి, ములుపాల రోహిత్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా వైఎస్ రాజ శేఖరరెడ్డి 75వ, జయంతి వేడుకలు

## నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ



జన సముద్రం న్యూస్, కోహెడ జూలై 8 :(కోహెడ ప్రసాద్ రావు)మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ని అంబేద్కర్ ముఖ్య కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మరపురాని మహా నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి,పేద ప్రజల గుండె చప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, అని కార్యకర్తలు నినాదాలు చేశారు.మరణించే వరకు పేద ప్రజల కోసం కృషి చేసిన మహనీయులు వైస్ రాజశేఖర్ రెడ్డి అన కోహెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద ధర్మయ్య అన్నారు.ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు తాము నిర్వహిస్తున్నట్లు చెప్పారు.పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసి చివరకు వారిని ప్రత్యక్షం గా కలిసి సమస్యలను పరిష్కరించడానికి వెళుతూ, హెలికాప్టర్ ప్రమాదం లో మరణించిన మహనీయులు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద ధర్మయ్య అన్నారు.ఈరోజు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ, జయంతి సందర్భగా ఆయన మాట్లాడుతూ,పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన మహనీయులు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. రైతుల కోసం రుణ మాఫీ చేశారని, పేద ప్రజల ఆరోగ్యం కోసం 108 ఆరోగ్య శ్రీ పథకం అమలు, పేద విద్యార్థుల కోసం ఉన్నత విద్య కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అమలు,104,2 రూపాయలకే కిలో బియ్యం పంపిణీ చేశారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్,నీటి పారుదల సౌకర్యం కోసం ప్రాజెక్టులు, వివిధ పెన్షన్లు మంజూరు చేసి,పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన మహనీయులు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి అని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి పార్టీకి అప్పట్లో ప్రాభావాన్ని తీసుకొని వచ్చిన మహానేతగా వర్ణించారు.ఈరోజు వారిని స్మరించుకోవడం మన అదృష్టం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండిపెల్లి నారాయణ గౌడ్, మాజీ సర్పంచులు చిట్టి సుధాకర్, గాజె శ్రీధర్, పాము శ్రీకాంత్, వేల్పుల వెంకటస్వామి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి.

## సిఐటియు డిమాండ్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 8అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని కోరుతూ సోమవారం నాడు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి స్నేహ బిందు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ అంగన్వాడీలకు తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు హె ల్పర్ల కు లక్ష రూపాయల సౌకర్యం కల్పించాలని. విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు .గత ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె సందర్భంగా 2 లక్షల హేల్పర్స్ కు లక్ష, పెన్షన్స్ సౌకర్యం, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చింది .అనంతరం ప్రభుత్వం మారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ఏడు నెలలు గడుస్తున్న అంగన్వాడీల పట్ల కక్షపూరితంగా పాత జీవో 10 నీ తీసుకు వచ్చి అతి తక్కువ డబ్బులు ఇచ్చి 65 సంవత్సరాలు దాటిన వారందరిని నిర్దాక్షణ్యంగా జులై 1 నుంచి ఇంటికి పంపాలని నిర్ణయించడం దుర్మార్గం అన్నారు. అంగన్వాడీలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని ,జీతములో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో ఇంకా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఆఫీస్ సిబ్బంది రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు తిరుపతమ్మ, మంగ, ఎల్లమ్మ మంగమ్మ వీరమ్మ అలీమా తదితరులు పాల్గొన్నారు.



# రౌడీ షీటర్ల పై పోలీస్ నిఘా ఉంటుంది

## ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 8 మహబూబాబాద్ జిల్లా కేంద్రం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో,ఈరోజు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఎవరైనా అల్లర్లు, గొడవలు, భూ తాగాదలు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, టౌన్ సీఐ దేవేందర్, ఎస్.ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రభుత్వ జూనియర్ కాలేజీలో

## ఎం ఎల్ టి సీట్లు పెంచాలి :- దళిత, ప్రజాసంఘాలు డిమాండ్

జన సముద్రం న్యూస్–(దొనకొండ ప్రతినిధి)ఈరోజు స్థానిక దర్శితాసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న "మీకోసం " కార్యక్రమంలో దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దర్శి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎం ఎల్ టి గ్రూపులో సీట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ స్థానిక డిప్యూటీ తాసిల్దార్ ఆకుల రవిశంకర్ వినతి పత్రం సమర్పించట%శీ% జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రదళితసేన దర్శినియోజకవర్గఅధ్యక్షులు జి ప్రేమ్ కుమార్,నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారుల పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షులు కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులువిద్యను చదువుతున్న తరుణంలోవృత్తి విద్యనైపుణ్యగ్రూపులో కేవలం 40 సీట్లు కేటాయించటం వల్ల ఆ గ్రూపుకి 60 అప్లికేషన్లు వచ్చినప్పటికీ 40 మందినే విద్యనుఅభ్యసిస్తున్నారు. మిగతా 20 మంది దళిత బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు . ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రభుత్వ జూనియర్ కాలేజీ వృత్తివిద్య నైపుణ్యం కోర్సులు సీట్లు పెంచి పేద విద్యార్థులకు విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వంచర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో రాష్ట్రదళితసేన దర్శినియోజకవర్గ ప్రధానకార్యదర్శి రాచపూడి మోష, మాలమహానాడు పల్నాడు జిల్లాకార్యదర్శి పిడుగు విజయ బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు కందుల దేవ, తదితరులు పాల్గొన్నారు



## అమెరికాలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

జనసముద్రం న్యూస్, జూలై 08:అమెరికాలో మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జయంతి సందర్భంగా వైఎస్సార్ నాయకులు అమెరికా లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అభిమానులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కడప రత్నాకర్, భూమిరెడ్డి పెద్దిరెడ్డి,సైఫ్, చంద్రశేఖర్ రెడ్డి, పవన్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు అభినందనలు తెలిపిన చేబ్రోలు గౌడ శెట్టి బలిజ సంఘంవారు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జులై 8 నారాయణపురంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రాపురం నుండి అమరావతి వెళ్ళుతూ మార్గం మధ్యలో ఉంగుటూరు మండలం నారాయణ పురంలో ఆగిన సమయంలో చేబ్రోలు గౌడ శెట్టి బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు శీలం పల్లేశ్వరరావు,ఉపాధ్యక్షులు మారిశెట్టి శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి. శీలబోయిన కిషోర్. సాలువా కప్పి.సిరు సత్కారం చేసి వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించి యున్నారు.సహాయకార్యదర్శి దొంగల లక్ష్మీ నారాయణ రాజు ,కోశాధికారి కట్టా వెంకట్, కముజు గంగాధర రావు, సంఘ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ ఉంగుటూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నేకూరి ఆశీర్వాదం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## శాసనసభ్యులు బడేటి చంటి ని మర్యాదపూర్వకంగా కలిసి. సాలువ కప్పి బోకే ఇచ్చిన. నే కూరి ఆశీర్వాదం

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జులై 8.గత ప్రభుత్వంలో ఎస్సీలు ఎదుర్కొన్న ప్రతి సమస్యను దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీలో ఉమ్మడి కూటమి లో పనిచేసిన వ్యక్తులపై గత ప్రభుత్వం పెట్టిన కేసులను ఎత్తివేసే విధంగా.మీరు మీతో పాటు ఉన్న శాసనసభ్యులు అందరు కూడా సహకరించాలని మరియు ఎస్సీలకు 27 సంక్షేమ పథకాలు అందించే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి హెూం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత తో మాట్లాడి. ఈ రాష్ట్రంలో ఉన్న ఈ జిల్లాలో ఉన్న ఎస్సీలకు. న్యాయం.చెయ్యాలని వినతి పత్రం అందించిన ఉంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు.నేకూరి ఆశీర్వాదం. పోలిమేర సురేష్.నిండు గుండా లావరాజు.రాయపాటి ప్రసాద్ ఉండ్రాజవరపు. పవన్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు

## మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి ని కస్టడీకి తీసుకున్న పోలీసులు



జనసముద్రంన్యూస్, జూలై 8, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.మాచర్ల నియోజకవర్గ వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. అయితే రామకృష్ణారెడ్డిని పోలీసులు సోమవారం కస్టడీకి తీసుకున్నారు. గురజాల డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నెల్లూరు సెంట్రల్ జైలులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని పోలీసులు విచారిస్తున్నారు. కారంపూడి సీఐ పై దాడి, పాలువాయి గేట్ గ్రామంలో జరిగిన ఈవీఎం ధ్వంసంతో పాటు, దాడుల్లో ఎవరెవరు పాల్గొన్నారనే అంశాలపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.



## దుర్గి ఎస్సై కోటయ్య పై వేటు వేసిన ఎస్పీ మల్లికా గార్గ్

జనసముద్రంన్యూస్, జూలై 8, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం.

7.7.24 అనగా ఆదివారం మండలంలోని జంగమహేశ్వరపాడు గ్రామంలో నాటు బాంబులు పేలటం జరిగింది. అయితే ఎటువంటి చర్యలు తీసుకోక పోగా విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించాడని దుర్గి ఎస్సై కోటయ్య పై పల్నాడు జిల్లా ఎస్పీ మాలిక గార్గ్ వేటు వేసింది. ఆయన్ను విఆర్ కు బదిలీ చేస్తూ ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

## పారిశుధ్యం విషయంలో అలసత్వం వహించేది లేదు. ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 9 గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా నగరంలో అభివృద్ధి పడకేసిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మండిపడ్డారు. పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని సిబ్బందిని ఆయన హెచ్చరించారు. ఏలూరులోని 4వ డివిజన్లో నీటమునిగిన రోడ్లను, ఆ ప్రాంతంలో తాండవిస్తోన్న అపారిశుద్ధ్యాన్ని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే చంటి ఆయా పరిస్థితులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ప్రతినిత్యం కృషిచేస్తున్నారు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకోవడం, వెనువెంటనే నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాలకు చేరుకోవడం, అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ వస్తున్నారాయన. దీంతో ఎమ్మెల్యే బడేటి చంటి స్పందనపై ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఏలూరు 4వ డివిజన్లో ఎమ్మెల్యే చంటి సుడిగాలి పర్యటన చేశారు. ఆ డివిజన్లో వర్షపు నీటితో నిండిపోయిన రోడ్లపై స్వయంగా నడుచుకుంటూ వెళ్ళిన ఎమ్మెల్యే చంటి, స్థానిక ప్రజలనడిగి సమస్యలను తెలుసుకున్నారు. నేనున్నానంటూ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే నగరంలోని రహదారులు గుంతలమయంగా తయారయ్యాయని, నీరు నిలిచిపోయి అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలం ముగిసిన వెంటనే రోడ్ల మరమత్తుల పనులకు శ్రీకారం చుడతామన్నారు. ఈలోగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా కచ్చా డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని ఆదేశించామన్నారు. నగర ప్రజల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ముఖ్యోద్దేశ్యమని ఎమ్మెల్యే చంటి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ మాలతీ, మాజీ డిప్యూటి మేయర్ చోడే వెంకటరత్నం, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, అమరావతి అశోక్, చోడే బాలు, పలువురు కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెనగలూరు మండలం మాత్రమే “ధనికలకు” అసైన్మెంట్ కమిటీలో భూములు ఇవ్వడం

**రెండు పంచాయతీల్లో మాత్రమే.. 1780 ఎకరాలు.. వైసిపి కండవాలు కప్పుకున్న వారికి పంచిపెట్టడం..**

**మాజీ ఎమ్మెల్యే... పెనగలూరు మండలం ఎమ్మార్వో గా పని చేసిన శ్రీధర్ బాబు... “అతి ఉత్సాహం”... ఎంత ముట్టిందో..??**

**ఈ పెనగలూరు మండలం రెవిన్యూ పైన ఎంక్వయిరీ వెయ్యండి.. దొంగలు.. దొరలు.. బయటపడతారు, కలెక్టర్ గారు..**

**వైఎస్ఆర్సిపి పార్టీ భూ దోపిడి గురించి బయట పెట్టాలి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 8 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోపెనగలూరు మండలంభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెనగలూరి మండల కార్యదర్శి గానిగి పెంట ఆదినారాయణ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 11 గంటలకు మండల తాసిల్దార్ మేడం గారికి వినతి పత్రం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమానికి సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య హాజరు కావడం జరిగినదిఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ పరిపాలనలోకి వచ్చి ఐదు సంవత్సరాలు గడిచిన మండల పరిధిలో డెవలప్మెంట్ అనేది శూన్యం అని అన్నారుగతంలో పెనగలూరు మండలంలో తాసిల్దారుగా పని చేసినటువంటి శ్రీధర్ బాబు వైయస్సార్సీపీ పార్టీకి తొత్తుగా మారి వాళ్లు ఇచ్చిన ముడుపులు తీసుకొని వాళ్లకు అనుకూలంగా వైసీపీ ప్రభుత్వంలో నాలుగు గోడల మధ్య రహస్యంగా జరిగిన అసైన్మెంట్ కమిటీ లో మండలంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నిరుపేద అయినటువంటి వాళ్ల కడుపులు కొట్టి బడా నాయకులకు. వైఎస్ఆర్సిపి పార్టీకు తొత్తులుగా ఉన్నటువంటి వాళ్లకు.వాళ్ల కింద పనిచేసినటువంటి వాళ్లకు పట్టాను మంజూరు చేశారు అని అన్నారు గతంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేగా మూడు దపాలగా రైల్వే కోడూరు ఎమ్మెల్యేగా గెలిచినటువంటి కొరముట్ల శ్రీనివాసులు నిరుపేద అయినటువంటి దళితులకు ఏ ఒక్కరికి కూడా న్యాయం చేయలేదు అని అన్నారు పెనగలూరు మండలంలో నల్లపురెడ్డిపల్లి పంచాయతీ రెవెన్యూ సర్వేనెంబర్ 1072 లో 14 వందల 72 ఎకరాలుపొందులూరు గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 1874 లో 2 వందల 58 ఎకరాలు. ఇంకా మండలంలో కొన్ని పంచాయతీల్లో కూడా ఉన్న భూములు అన్నీ కూడా తాసిల్దార్ శ్రీధర్ బాబు డబ్బులకు కక్కుర్తి పడి వైసిపి ప్రభుత్వానికి కొత్తగా మారి ప్రజలు కడుపులు కొట్టి రాజకీయ బడా నాయకులకు భూముల కట్టబెట్టారని ఇటువంటి తాసిల్దార్ పై వెంటనే జిల్లా అధికారులు ఎంక్వయిరీ జరిపి సస్పెండ్ చేసి వారిపై క్రిమినల్ కేసులు పెట్టి నిరుపేద అయినటువంటి దళితులకు పట్టాల మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా మేము తెలియజేసుకుంటున్నాను లేనిపక్షంలో మండల పరిధిలో నిరుపేద అయినటువంటి అందరిని కలుపు కొని పెనగలూర్ మండల్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నాంఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుపెనగలూరు మండల సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మీనారాయణ. మండల కార్యవర్గ సభ్యులు ఈరి భాస్కర్. డి హెచ్ పి ఎస్ రైల్వే కోడూరు మండల కార్యదర్శి గంగపూర్ తేజ్ కుమార్. సిపిఐ నాయకులు ఓబులేష్ పాల్గొన్నారు

## జులై 10 డిమాండ్స్ డే ను జయప్రదం చేయండి. సి.పి.ఎం మండల శాఖ.



జనసముద్రం న్యూస్ .పాచిపెంట మండలం. తేదీ : 8 జూలై 2024 .దేశవ్యాప్తంగా జూలై 10న డిమాండ్స్ డే ని జయప్రదం చేయాలని పాచిపెంట మండల కేంద్రంలో సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. శ్రామిక మహిళ నేతలు శ్రామిక మహిళా నేత ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి కే.పార్వతీదేవి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు జి. కళ్యాణి, ఆశా వర్కర్స్ యూనియన్ లీడర్ కె .లక్ష్మి సి.ఐ.టి.యు నాయకులు కోరాడ ఈశ్వరరావు ,చింత పోలురాజు ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని అందువలన దేశవ్యాప్తంగా ఈ క్రింది డిమాండ్స్ సాధనకై జులై 10 న ఆందోళన కార్యక్రమాలు ర్యాలీలు చేయడం జరుగుతుందని అందులో భాగంగా లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని ప్రైవేటీకరణ జాతీయ నగదు బదిలీ కర్ణ పథకం ఆపాలని అంగన్వాడీ ,ఆశ, మధ్యాహ్నం భోజన పథకం నేషనల్ హెల్త్ మిషన్, సమగ్ర శిక్ష ,వెలుగు ,మెప్మ ,ఉపాధి హామీ, నేకు ,ఆయుష్, సేంద్రియ వ్యవసాయం, 108, 104 తదితర అన్ని పథకాల కార్మికులు ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని ఆశ్రమ పాఠశాలలో ఉన్నటువంటి వారిని రెగ్యులర్ చేయాలని వారికి కనీస వేతనం మరియు పెన్షన్ లాంటి సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలని గ్రీన్ అంబాసిడర్స్ బకాయి జీతాలు పాత పద్ధతిలో చెల్లించాలని పంచాయతీలకు ఇవ్వవద్దని అన్నారు .కనీస వేతనాలు నెలకు 26,000 చొప్పున నిర్ణయించి అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పును సక్రమంగా అమలు చేయాలని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కనిపించిన వాట్ టైం గెస్ట్ తత్తర కార్మికులకు ఉద్యోగుల భద్రత కల్పించాలని కాంట్రాక్టర్లను తొలగించిన కార్మికులను తొలగించరాదని అందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించే రెగ్యులర్ చేయాలన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీమును అమలు చేయాలని నూతన పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలని అన్నారు .విశాఖ స్టీల్ ప్లాంట్ లో పూర్తి సామర్థ్యంతో నడపాలి విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆదర్శంగా ప్రజలందరూ సహకారం అందించాలని డిమాండ్స్ డే ని జయప్రదం పై కార్మికులు శ్రామిక మహిళలు అంత కదలాలని కోరారు



## ఘనంగా వైయస్ ఆర్ జయంతి వేడుకలు

### -వేడుకలులో పాల్గొన్న మాజీ ఎమ్మోల్యే సూర్యనారయణరెడ్డి



జనసముద్రం న్యూస్: బిక్కవోలు, జులై:08 తూర్పు గోదా వరిజిల్లా అనపర్తి నియోజకవర్గం వ్యాప్తంగా దివంగనేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు వైసిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గ ప్రధాన కేంద్రం అనపర్తి, మండల కేంద్రాలు అయిన బిక్కవోలు,రంగంపేట, పెదపూడిల లో అనపర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మోల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పెదపూడిలో వైఎస్ఆర్ జయంతి సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ ను డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి తన పరిపాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో ఆత్మ బంధువుగా నిలిచారని ఆయన చనిపోయి 15 సంవత్సరాల అవుతున్న ఇప్పటికి కూడా మన మధ్య ఆయన సజీవంగానే ఉన్నట్లు ఉంటుందని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అందించిన పాలన ప్రతి కుటుంబంలో సంతోషాలనింపిందని అందుకే నేటికీ ప్రజల హృదయాలలో ఆత్మబంధువుగా నిలిచారని అన్నారు.అనపర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తమ అభిమాన నేతకు నివాళులు ఆర్పించారు.ఈ కార్యక్రమాలలో నాలుగు మండలాల జడ్పీటీసీలు, ఎంపిపి లు, మండల పార్టీ కన్వీనర్లు, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, గ్రామ పార్టీ కన్వీనర్లు,పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానూలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి లో 20 సీట్లు ఖాళీ?

### దరఖాస్తు చేసుకునే వారికి,,ప్రవేశ పరీక్ష ద్వారా భర్తీ ప్రిన్సిపాల్ మోహన్



జన సముద్రం న్యూస్ తేదీ 8అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంఛార్జి -డి.ఎం.కె. స్వామీ కొయ్యూరు మండలంగిరిజన గురుకుల పాఠశాలలో5వ తరగతి లో 20 సీట్లు భర్తీ చేయవలసి ఉన్నది ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవల సినదిగా,,ఏ. పి. టి. డబ్లు. అర్. పాఠశాల ప్రిన్సిపాల్, ఖాళీ ఉన్న 20 సీట్లు భర్తీ చేయుటకు ప్రవేశ పరీక్ష ద్వారా, జరుగును, అని తెలియజేశారు ప్రవేశం కొరకు ప్రిన్సిపాల్ మోహన్ సంప్రదించవలసిందిగాపత్రికా ప్రకటన తెలియజేశారు.



## దోబూచులాడుతున్న మేఘాలు - ఆశగా చూస్తున్న రైతులు

జనసముద్రంన్యూస్, జూలై 8, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. జూలై నెల ప్రారంభమై వారం రోజులు గడుస్తున్నా మండలం లో వరుణుడు జాడ కనిపించడం లేదు. చిరుజల్లులు తప్ప వ్యవసాయానికి సరిపడా గట్టి వర్షం మాత్రం పడటం లేదు . ఒక వైపు పగటి పూట ఉక్కపోత తో ప్రజలు అల్లాడుతున్నారు. కానీ వరుణుడు మాత్రం కనికరించటం లేదు. ఆకాశంలో మేఘాలు ఆవరించి దోబుచులాడుతున్నాయే తప్ప వర్షించుటలేదు. రైతులు సరియైన వర్షం పడితే పంటలు వేయడం కోసం ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు. ఈ నెలలో కూడా వర్షం పడకపోతే ఇక కరువు వచ్చే అవకాశం ఉందని రైతులు చర్చించుకొంటున్నారు.

# ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా
జులై.08,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు తంగళ్ళపల్లి రవికుమార్ టిపిసిసి మెంబర్ మాజీ ఉమ్మడి నల్గొండ ప్లానింగ్ కమీటీ మెంబర్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,కౌన్సిలర్ ఈరపాక నరసింహ,కోళ్ల దుర్గాభవాని గంగాధర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, నాయకులు బిసుకుంట్ల సత్యనారాయణ,లాల్ రాజ్ నరసింహ గంగాధర్,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సురభిమెడికల్ కాలేజీ పై విద్యార్థి నాయకుల ఫిర్యాదు




జనసముద్రం న్యూస్, కోహెడ :8
వైద్య విద్యార్థుల అనారోగ్యాలకు కారణం అవుతున్న సిద్దిపేట జిల్లా మిట్టపల్లి గ్రామంలో ఉన్న సురభి ప్రైవేటు మెడికల్ కళాశాల పై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేస్తూ సోమవారం పలు సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు.అనంతరం పీ.డీ.ఎస్.యు, డి.ఎస్.ఎస్ సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ఎస్.వి.శ్రీకాంత్, కుంబాల రమేష్, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ వైద్యం చేయాల్సిన వైద్య విద్యార్థులే హాస్పిటల్ పాలు కావడం బాధాకరం అని ఆరోపించారు.మిట్టపల్లి గ్రామంలో ఉన్న సురభి మెడికల్ కళాశాల హాస్టల్ లో ఉంటున్న విద్యార్థులు కాలేజీ యాజమాన్యం పెట్టిన నాసిరకమైన ఆహారం తినడం వల్ల ఫుడ్ పాయిజన్ కి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.సురభి కాలేజీ యాజమాన్యం విద్యార్థుల నుండి లక్షల్లో ఫీజులు దండుకొని వారి ఆరోగ్యం గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.విద్యార్థులు నాణ్యమైన భోజనం అందించాలని ఎన్నోమార్లు కాలేజీ యాజమాన్యంకు చెప్పిన కూడా సంబంధం లేనట్టు వ్యవహరించడం సిగ్గు చేటన్నారు.పట్టించుకోవలసిన డిఎంహెచ్ఓ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు మండిపడ్డారు.ఫుడ్ ఇన్స్పెక్టర్ డబ్బులకు కక్కుర్తి పడి కాలేజీ యాజమాన్యంకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు.
తక్షణమే జిల్లా కలెక్టర్ సురభి మెడికల్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం వసతులను అందించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎస్ సిద్దిపేట అధ్యక్షుడు ఎండీ.రజాక్,అడ్వకేట్ కొంపెల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జేన్నారెడ్డి జనార్ధన్ రెడ్డి 99 వా జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే డా!! మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జులై 8
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని అనంతరంలో జేన్నారెడ్డి జనార్ధన్ రెడ్డి 99వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి వేసిన మహబూబాబాద్ శాసనసభ్యులుడాక్టర్భూక్యమురళినాయక్ మహబూబాబాద్ రాజకీయాలలో చేరగని ముద్ర వేసినటువంటి జేన్నారెడ్డి జనార్ధన్ రెడ్డి గారు వారి యొక్క జీవిత ఆశయాలు చాల గొప్పవాణ్ణి ఐదుసార్లు ఎమ్మెల్యే గ మానుకోట రాజకీయాల్లో ఏకాదిపద్యం వహించిన వారు యువతకు బడుగు బలహీన వర్గాలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియడారు అలాగే వారి యొక్క జీవిత చరిత్ర ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక తెరిచిన పుస్తకం అని కొనియాడారు ఆయన పేరు తెలియని నాయకుడు లేరని కార్యకర్తలేరు వారి యొక్క సేవలు మరువలేనివాని ఇప్పుడున్నటువంటి ఈతరం రాజకీయ నాయకులు ఆయనని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు
ఈ కార్యక్రమంలో పట్టణ ఆనంతరం వార్డ్ కౌన్సిలర్ కోడి శ్రీను మరియు గార్లపాటి సాయి తేజ, మైనార్టీ నాయకులు ఖలీల్, జెమిల్,ఫిరోజ్, ఫాయాజ్,మరియు, ఎడ్ల రమేష్, శాంతన్ రాజు,బోల్ల రాజు,గోనె శ్యామ్,సుదర్శన చారి, పద్మం ప్రవీణ్, శ్రీనివాస్, వైఎస్సార్సీపీ,నాయకులు రాములు, దీలిప్, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ పార్టీలు వివిధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జన్నారంలో ఘనంగా వైయస్సార్ జయంతి



జన్నారం,జనసముద్రం న్యూస్:జులై 8 :
మంచిర్యాల జన్నారం మండల కేంద్రంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు
ఈ సందర్భంగా ముజాఫర్ అలీ ఖాన్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్నారని ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాదం రాకేష్, అజ్మీర నందు నాయక్, దుర్గం లక్ష్మీనారాయణ, దాముక కరుణాకర్, గాజుల సత్తయ్య, దుర్గం గంగాధర్, ఆరే శిరీష్ కుమార్, కంప సుధీర్ కుమార్, అబ్దుల్ ముజ్జు, ఓజ్జల వామన్, రాసమల్ల శంకర్ గౌడ్, సంద సుదర్శన్, భీనవేని గంగన్న యాదవ్, జిలకర గంగన్న, కానుగంటి రాజన్న, గోపి సత్యనారాయణ, మునేసుల శంకర్, ఈర్నాల గంగన్న, పద్మారావు, చంద్రశేఖర్, జ్ఞానేశ్వర్, రాచకొండ రాజేష్, పేరం చంద్రశేఖర్, చాట్ల నరేష్, కూకటికారి శ్రీనివాస్, బలరాం నాయక్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు లక్ష్మి. షాహిన్ బేగం తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే కుంభం ఆర్టీసీ డిపో మేనేజర్లతో సమీక్ష సమావేశం



యాదాద్రి భువనగిరి జిల్లా జులై.08,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం రోజున వివిధ ఆర్టీసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.భువనగిరి నియోజకవర్గంలోని పలు మండలాలలో పలు గ్రామాలకు నూతన బస్సు సర్వీసులను ప్రారంభించాలన్నారు.వివిధ గ్రామాలకు ప్రస్తుతం ఉన్న సర్వీసులను పొడిగించి బస్సు సౌకర్యం కల్పించాలని మేనేజర్లను కోరారు.వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి నుండి భువనగిరి మీదుగా వెళ్లే ప్రతి బస్సు భువనగిరి బస్టాండుకు తప్పనిసరిగా రావాలన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన 150 మంది కార్యకర్తలు నాయకులు

## పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ జూలై 8
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బొల్లెపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో గూడూరు మండల యూత్ అధ్యక్షులు మధు గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకి సమకూచితమైన స్థానం కల్పిస్తామని ఎలాంటి ప్రభావాలకు పోకుండా పార్టీ నియమ నిబంధనలకు క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని లేదంటే కఠినమైన చర్యలు ఉంటాయని ఉపేక్షించేది ఉండబోదన్నారు
దళిత బంధు పేరుతో మమ్మల్ని మభ్య పెట్టి వారి యొక్క రాజకీయ అవసరాలకు మమ్ములను వాడుకొని ఎలాంటి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా మమ్ములను నానా రకాలుగా ఇబ్బందులకు గురిచేసారని వాపోయారు.
కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా ఆగస్టు 15 లోపు ఇక కాలం లో 2 లక్షల రుణమాఫీ చేస్తున్నామన్నారు ప్రజలకు మంచి చేస్తుంటే ఊరు లేక టిఆర్ఎస్ ప్రభుత్వం కావాలని ఎక్కడ రుణ రెండు లక్షల రుణమాఫీ చేస్తారని భయంతో ఈరోజు నిరుద్యోగులను రెచ్చగొట్టి ధర్నాలకు ప్రేరేపిస్తున్న విషయం అందరూ చూస్తున్న విషయం తెలిసిందే కాబట్టి విద్యార్థులు ఎవ్వరూగాని ధర్నాలకుపోయి ఉజ్వాల భవిష్యత్తును జీవితాలను వాళ్ళ మాయలో పడి ఆగం చేసుకోవద్దన్నారు
అలాగే మీ యొక్క జాబ్ క్యాలెండర్ను త్వరలో మా యొక్క కాంగ్రెస్ పార్టీ విడుదల చేస్తున్నామన్నారు
ఈ కార్యక్రమంలో గూడూరు మండల అధ్యక్షులు చిట్టే వెంకన్న ,కొమ్మలు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డి,యూత్ అధ్యక్షులు మధు,సతీష్ రావు,నాగరాజు,నరేష్ రెడ్డి, కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి వైద్యుల ఆత్మీయ సమావేశం



కొత్తగూడెం,జనసముద్రం న్యూస్ జూలై 8:
తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం వైద్య విభాగం వారి ఆదేశానుసారం స్థానిక కావేరి రెస్టారెంట్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలి సంఘ అధ్యక్షులు కందగంట్ల స్వామి గారు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ అధ్యక్షులు కమర్తపు మురళి గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచందర్ గారు,అఖిల భారత వైద్య, రాష్ట్ర వైద్య విభాగం నుండి చంద్రశేఖర్ గారు విష్ణుమూర్తి గారు అఖిల భారత యువజన విభాగం నుండి అవ్వరు భాస్కర్ పాల్గొన్నాను.
మురళి ం మాట్లాడుతూ మన కులం వారందరికీ తక్కువ ఫీజు తీసుకుని మెరుగైన వైద్యం అందించాలని మీకు అవకాశం ఉన్నంతవరకే మన కులం వారందరికీ సేవ చేయాలని కోరారు వీటితో పాటుగా మీ యొక్క ఆస్పత్రుల ఆరోగ్య కార్డులను ఇవ్వాలని కోరారు.
కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు జీవి,కూరపాటి ప్రదీప్ , వేముల రాజ్ కుమార్ , శ్రవణ్ ,రమేష్ బాబు,ప్రవీణ,ప్రముఖడాక్టర్సఅందరూపాల్గొన్నారు.
. జీవి గారు ప్రదీప్ గారు మాట్లాడుతూ మురళి గారు కోరిన విధంగా సంఘానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు..
ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు గారు ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్ బండారు శీను ఉద్యోగ విభాగ అధ్యక్షులు రచ్చ శ్రీనివాసరావు విశ్రాంత ఉద్యోగ విభాగం అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ పిల్లలమర్రి కొండలరావు యువజన విభాగ అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కుమార్ చందా వీరభద్రం మహిళా విభాగ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం సునీత సంధ్యారాణి పాల్గొన్నారు

# డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (DDRF) ప్రదర్శనను స్వయంగా తిలకించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**- సుజాతనగర్ సింగభూపాలెం చెరువులో డిడిఆర్ఎఫ్ బృందంచే రెస్క్యూ ఆపరేషన్ డెమో**
**- డిడిఆర్ఎఫ్ బృందం సభ్యులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**



కొత్తగూడెం,జనసముద్రం న్యూస్ జూలై 8:
రాబోయే వర్షాల దృష్ట్యా సంభవించే వరదలలో ప్రమాదవశాత్తు చిక్కుకున్న భాదితులను రక్షించడానికి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిఆర్ఎఫ్ బృందం ఈరోజు సుజాతనగర్ లోని సింగభూపాలెం చెరువులో రెస్క్యూ ఆపరేషన్ డెమో ప్రోగ్రామ్ నిర్వహించారు.
ఈ రెస్క్యూ ఆపరేషన్ను తిలకించడానికి స్వయంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు.
డిడిఆర్ఎఫ్ బృందంలోని సభ్యులు చెరువులో మునిగిపోతున్న వ్యక్తిని రక్షించే విధానాన్ని స్వయంగా ఎస్పీ గారు బోటులో ప్రయాణించి వీక్షించారు.
ఈ బృందంలోని సభ్యులు చేసిన ప్రదర్శనను తిలకించిఎస్పీ వారిని ప్రత్యేకంగా అభినందించారు.
డిడిఆర్ఎఫ్ బృందానికి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ఆర్ఎస్ఐ సుమంత్ రెస్క్యూ ప్రక్రియ మొత్తాన్ని ఎస్పీ గారికి వివరించారు.జిల్లాలోని ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రత్యేకంగా శిక్షణను పొందిన డిడిఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ సందర్భంగా తెలియజేశారు.మొత్తం 20 మంది సభ్యులతో ఈ డిడిఆర్ఎఫ్ బృందాన్ని తయారు చేయడం జరిగిందని తెలిపారు.
ముఖ్యంగాగోదావరినదివరదలు సంభవించినప్పుడు నదీ పరిసర ప్రాంతాలలో నివసించే లోతట్టు ప్రజలను సంరక్షించడానికి ఈ బృందం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.రెస్క్యూ సమయంలో అవసరమయ్యే లైవ్ జాకెట్స్,లైఫ్ బాయ్ రింగ్స్,బోట్ పెడల్స్,రోప్స్ మరియు ఇతర సామాగ్రి మొత్తాన్ని ఈ బృందానికి సమకూర్చడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఆపరేషన్స్ ఆర్ఐ రవి,సుజాత నగర్ ఎస్సై జుబేదా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వివాహ దినోత్సవ వేడుకలు

## పేదలకు వస్త్రములు, బియ్యం వితరణ



జనసముద్రం న్యూస్, కోహెడ, జూలై 8:
ఫాస్ట్ జోనల్ చైర్ పర్సన్, ఫాస్ట్ ప్రెసిడెంట్, ప్రస్తుత క్యాబినెట్ సభ్యులు లయన్ డాక్టర్ కోహెడ ప్రసాదరావు –శ్రీమతి జ్యోతి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో ఆదివారం రోజున, కేక్ కట్ చేసి, శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ ప్రసాదరావు దంపతులు ఐదుగురు పేద మహిళలకు చీరలను బహుకరించారు. అలాగే మరో ఐదుగురికి ఐదు కిలోల (మంచి రకంబియ్యం) చోప్పున ఐదుగురికి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై సిహెచ్ తిరుపతి, డిప్యూటీ తహసిల్దార్ దేవేంద్ర లు హాజరు కాగా, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గంగం సంతోష రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ ప్రసాద్ రావు దంపతులకు శాలువా కప్పి సన్మానించారు. క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుల వివాహ దినోత్సవ, జన్మదినోత్సవ వేడుకలను నిర్వహిస్తూనే వారి ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.తమ క్లబ్ ద్వారా అనేక సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్యదర్శి కందారపు ప్రసాద్ (ల్యాబ్ ), కోశాధికారి బండ జగన్ ,జిల్లా క్యాబినెట్ సభ్యులు డాక్టర్ ఇంద్రసేనారెడ్డి ,సీనియర్ సభ్యులు పేర్యాల సుధాకర్ రావు, దొమ్మాట జగన్ రెడ్డి, పొన్నాల లక్ష్మణ్ ల తో పాటు లయన్ డాక్టర్ ప్రసాద్ రావు మిత్రులు పేర్యాల చొక్కరావు –పేర్యాల స్వరూప, మహాకళ ఇంద్రసేనారెడ్డి– లక్ష్మీ, కుటుంబ సభ్యులు డాక్టర్ కోహెడ చిన్మయి, కోహెడ వాఙ్మయి, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమం లో జన్మదిన వేడుకలు జరుపుకున్న సేవలాల్ బంజారా సంఘం నాయకులు మహేష్ నాయక్



జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జులై :8
దేవరకొండ పట్టణంలో వృద్ధాశ్రమం లో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చందు నాయక్ పాల్గొని సేవాలాల్ బంజారా సంఘం నాయకులు మహేష్ నాయక్ శు భాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నా ఇంట్లో ఉన్న అమ్మ నాన్న తర్వాత వృద్ధాశ్రమం లో మా అమ్మల ఆశీర్వాదం తీసుకోవడానికి ప్రతి సంవత్సరం నా వంతుగా ఉడత భక్తితో వాళ్లతో ముచ్చటించి పండ్లు బ్రెడ్ కావాల్సిన సదుపాయాలు ఇప్పించి కాసేపు సరదాగా వాళ్లతో మాట్లాడి నా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సంధ్య రెడ్డి, ఝాన్సీ ,టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్లేష్ నాయక్ ,ఆంగోత్ గణేష్ నాయక్, నవీన్ నాయక్ ,నాగేందర్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని సన్మానించిన దళిత సంఘం నాయకులు

జనసముద్రం ప్రతినిధి దేవరకొండ జులై :8 దేవరకొండ పట్టణంలో ఇటీవల నూతనంగా దేవరకొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వైయస్ కరుణాకర్ ను సోమవారం స్థానిక సిల్వర్ జూబ్లీ క్లబ్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాదళితసంఘ నాయకులు మాట్లాడుతూ. కర్ణాకర్ జర్నలిస్టులకు పూర్తి స్థాయిలో సేవలు అందిస్తూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని వారు తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు.ఏ పదవులు చేపట్టిన ఆ పదవికి పూర్తిస్థాయి వన్నె తీసుకొచ్చేటువంటి వ్యక్తి కరుణాకర్ అని పేర్కొన్నారు. గతంలో కౌన్సిలర్ గా తమ వార్డులోనే కొనసాగారని దళిత హరిజన గిరిజన బడుగు ముస్లిం మైనార్టీ వర్గాల కోసం ఆయన చేసిన సేవలు ఇప్పటికీ గుర్తుండిపోతాయని గుర్తు చేసుకున్నారు. సహాయమని వచ్చిన వారికి అప్పన్నహస్తం



అందించే గుణం ఉన్న వ్యక్తి కర్ణాకర్ అని తెలిపారు.

**ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ...**

సమాజంలో వ్యక్తిగత వ్యక్తిత్వాన్ని పెంపొందించు కున్నట్లయితే పదవులు తప్పకుండా వస్తాయని ప్రతి వ్యక్తి తనలో తాను పరివర్తన కోసం పనిచేయాలని అప్పుడే సమాజం గర్విస్తుందని తెలిపారు. దళిత సంఘాల నాయకులు తనను ఇంత ఆపేయంగా ఆహ్వానించి సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. సీనియర్ న్యాయవాది నెమ్మికంటి గౌరీ శంకర్ మాట్లాడుతూ... కరుణాకర్ చిన్నతనం నుండి తెలుసని కరుణాకర్ తండ్రి ఏ కుల సుదర్శన్ చిరకాల మిత్రుడని ఆయన కర్ణాకర్ సైతం మంచి ఉన్నత స్థితిలో మరెన్నో పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శిగా నియమితులైన ముసిని అంజన్ సైతం సన్మానించారు. సన్మానించిన వారిలో దళిత సంఘం నాయకులు అంకురి వెంకటయ్య, ముసిని అంజన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకురి శివ, కొండపల్లి రమేష్ మాజీ ఎంపీటీసీ పొట్ట బుచ్చయ్య ,పాస్టర్ ప్రసాద్, అంకూరి దానయ్య ,సత్యం ,సిటీ కేబుల్ రమేష్ ,రాములు , స్టేఅండ్‌సి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆత్మబంధువు వైయస్ రాజశేఖర్ రెడ్డి

జన్నారం మండల విలేకరి, జన సముద్రం న్యూస్, జులై 8 పేదలకు ఆత్మ బంధువు మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని జన్నారం మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం దివంగత రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల నాయకులు సోమవారం జన్నారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్ ఖాన్, మేకల మాణిక్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజశేఖర్, సయ్యద్ ఇషాక్, మచ్చ శంకరయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాదం రాకేష్, నందు నాయక్, దుర్గం



లక్ష్మీనారాయణ, దాముఖ కరుణాకర్, గాజుల సత్తయ్య, డి.గంగాధర్ ఆరే శిరీష్, కంప సుధీర్ కుమార్, అబ్దుల్ ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా



జనసముద్రం ప్రతినిధి కూకట్ పల్లి, జులై 08 124డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వై.ఎస్.ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ తో ఎందరికో ప్రాణాలు పోసి, ఫీజు రియంబర్స్మెంట్ తో పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి, రుణమాఫీ మరియు ఉచిత విద్యుత్తుతో అన్నదాతకు వెన్నుదన్నుగా నిలిచి, కాలేశ్వరం ప్రాజెక్టుకు తొలి అడుగులు వేసి, హ్యాండ్లూమ్స్, పార్క్, మూసి కాల్వల ఆధునీకరణ మొదలగు అభివృద్ధి సంక్షేమ పథకాలతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రిగా ఎంతో సేవ చేసిన మహానేత వై.ఎస్.ఆర్ ఆశయాలు మనందరికీ ఆదర్శం అని గుర్తుచేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, సిహెచ్ . భాస్కర్, అగ్రవాసు, పోశెట్టిగౌడ్, నాగేషగౌడ్, మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా




జనసముద్రం ప్రతినిధి కూకట్ పల్లి, జులై 08 కూకట్ పల్లి కె.పి.హె.చ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ లో ఉన్న వైయస్ విగ్రహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి బిజెపి నాయకులుతదితరులుపాల్గొన్నారు.

# 124 డివిజన్ ఆల్విన్ కాలనీ పరిధిలోని ధరణి నగర్ లో



జనసముద్రం ప్రతినిధి కూకట్ పల్లి, జులై 08 డ్రైనేజ్ లైన్స్ పూడుకుపోయి సమస్యను కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జి.ఎచ్.ఎమ్.సి సిబ్బందితో జమ్ అయ్యిన లైన్స్ ను క్లియర్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మ్యాన్ హెూల్స్ లోపలవైపు ప్లాస్టింగ్ లేక నిరంతరం మట్టి వెళ్లి జామ్ అవ్వుతూ సమస్యగా ఉందని అన్నారు. మ్యాన్ హెూల్స్ లోపల సిమెంట్ ప్లాస్టింగ్ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, సంతోష్ బిరాదర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం మండల అధ్యక్షుడి తండ్రిని పరామర్శించిన బూర



యాదాద్రిభువనగిరిజిల్లా జులై.08,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంఅన్నంపట్ల గ్రామంలో బీజేవైఎం మండల అధ్యక్షులు వంశీ గౌడ్ తండ్రి అశోక్ గౌడ్ఇటీవలస్టోన్స్ఆపరేషన్‌చేసుకునివిశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు.వారితో పాటు బిజెపి బీబీనగర్ మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్,మాజీ అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి,ప్రధాన కార్యదర్శి పాండు,బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు ప్రదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా



జనసముద్రం ప్రతినిధి కూకట్ పల్లి, జులై 08 124 డివిజన్ ఆల్విన్ కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్ తన ఆఫీస్ లో నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ మహిళనాయకులురమాదేవి,మనెమ్మ, సుజాత, దుర్గా, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ జయంతి సందర్భంగా



జనసముద్రం ప్రతినిధి కూకట్ పల్లి, జులై 08 బాలాజీ నగర్ మరియు అల్లంపూర్ డివిజన్లలో డివిజన్ అధ్యక్షులు కృష్ణరాజ్ పుత్ మరియు అల్లపూర్ పివిజన అధ్యక్షులు మోయినుద్దీన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించిన అర్పించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ప్రతాప్ రెడ్డి, విటల్ రెడ్డి, సుంకన్న, బండి సుధా, స్వరూప, ప్రకాష్ ముదిరాజ్, సునీల్ యాదవ్ ,జహంగీర్, రాయపాటి హరి, శ్రావణ్ ,జిబిన్, మారుతి, అక్బర్ ,శివా చౌదరి, రేష్మ, జమీర్ యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఫతే నగర్ గౌతమ్ నగర్ లో కార్పొరేటర్ పర్యటన



జనసముద్రం ప్రతినిధి కూకట్ పల్లి, జులై 08 కూకట్ పల్లి. ఫతే నగర్ డివిజన్ గౌతమ్ నగర్ లో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల ఆహ్వానం మేరకు గౌతమ్ నగర్ లో పురాతనంగా ఉన్న కమ్యూనిటీ దాని స్థానంలో నూతన కమిటీ హాల్ నిర్మించాలని స్థానిక వెల్ఫేర్ ప్రతినిధులు కార్పొరేటర్ సతీష్ గౌడ్ ని కోరడం జరిగింది జిహెచ్ఎంసి అధికారులను పిలిపించిఅంచనాలు తయారుచేయించి నిధులు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ దేవాలయ కమిటీ, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

# కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని స్వర్గీయ డాక్టర్ వైస్సార్ జయంతి లో పాల్గొన్న :- నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



జనసముద్రం ప్రతినిధి కూకట్ పల్లి, జులై 08 రెండు తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.అర్ జయంతి సందర్భంగా పాపిరెడ్డి నగర్ లోని వైస్సార్ విగ్రహం వద్ద ఆనంద్ ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు విద్య కల్పన ఏకాంత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గోని నివాళులు అర్పించడం జరిగింది. .ఈకార్యక్రమంలో పల్నాటి అశోక్, జితేందర్, మర్ల శ్రీను, వినోద్, షాలిని, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి చామలకు వినతిపత్రం అందజేసిన అంతమ్మ గూడెం గ్రామస్తులు



యాదాద్రి భువనగిరి జిల్లా జులై.08, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం అంతమ్మ గూడెం గ్రామస్థులు భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి తమ గ్రామ పరిసరాలలో ఉన్న ఫార్మా కంపెనీలకు సంబంధించి కాలుష్య కారకంపై వినతి పత్రం అందజేయడం జరిగింది.గ్రామంలో ఫార్మా కంపెనీల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని,గ్రామాన్ని సందర్శించి తమ సమస్యలు తీర్చాలని విన్నవించారు. త్వరలో వారి గ్రామాన్ని సందర్శించి,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపి హామీ ఇవ్వడం జరిగింది.

# రాయగిరి యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.08, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ పరిధిలోగల రాయగిరి యూనిటీ ఫార్మసీ కళాశాలలో సోమవారం రోజున అగర్వాల్ ఐ క్లినిక్ భువనగిరి వారి ఆధ్వర్యంలో కళాశాలలోని సిబ్బందికి మరియు విద్యార్థిని విద్యార్థులకు సుమారుగా 200మందికి ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు.కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచితంగా కంటి అద్దాలు మరియు మందులు అందజేశారు.అనంతరం కళాశాల చైర్మన్ ఈ ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపల్ అంపటి శ్రీనివాస్ మాట్లాడుతూ మా యొక్క కళాశాలలో కంటి వైద్య శిబిరం నిర్వహించిన అగర్వాల్ ఐ క్లినిక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి,పీజీ కళాశాల ప్రిన్సిపాల్




డాక్టర్‌సరిత,ఎండిఇస్మాయిల్,సాహితి,ప్రియాంక,దివ్య, రాజీవ్,హైమద్,నాగరాజు,అమర్నాథ్,అమూల్య,పారిజాత,అనిత,మౌనిక,శైలజ,ఏ ఓ సునీత తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కి వినతి పత్రం



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.08, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో పలు ప్రైవేట్ స్కూలు యజమాన్యం పిల్లల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని,పరిమిషన్ లేని ఐఐటి మెడిసిన్ టెక్నో.నీట్ చెప్తామని పిల్లలపై ఒత్తిడి చేస్తున్నారని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని భువనగిరి పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఆరేపల్లి రాము ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ పి బెన్ షాలోమ్ కి వినతి పత్రం అందజేశారు.


ఈ కార్యక్రమంలో సిద్ధగోని ధనుంజయ గౌడ్,మట్ట పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

- ఆరోగ్య శ్రీ పథకంతో ప్రజలకు చేరువయ్యారు...
- పెద విద్యార్థులకు ఫీజ్ రియాంబర్స్ మెంట్ తో విద్యను అందించిన మనుభావుడు...

జనసముద్రం న్యూస్ జులై 8 మహబూబాద్ జిల్లా బయ్యారం కొత్తపేట గంధంపల్లి గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా ఈ రోజు బయ్యారం గంధంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి విగ్రహాలకు పూల మాలలతో ఘనంగా నివాళ్లు అర్పించి పండ్లు పంపిణి చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బయ్యారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య మాట్లాడుతూ వై.యస్ రాజశేఖర్ రెడ్డి రైతు బాంధవుడుని వారి పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ దేవుడుగా భావించారని, వై. స్. ఆర్ ని రైతులకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంతో ప్రజలకు చేరువయ్యారని, పెద విద్యార్థులకు ఫీజ్ రియాంబర్స్ మెంట్ తో విద్యను అందించిన మనుభావుడని కొనియాడారు. వై ఎస్ ఆర్ భౌతికంగా లేకబోయిన ప్రజల గుండెల్లో కొలువైన నాయకులగా పేరు పొందారన్నారు. ఈ





కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల మధుకర్ రెడ్డి, గడ్డం సురేష్ బాబు, భూక్యా ప్రవీణ్ నాయక్, నాయిని శ్రీనివాస్ రెడ్డి, భూక్యా లక్ష్మి, రవి నాయక్, పగడాల శ్రీను,ఏనుగుల రాకేష్,బొమ్మకంటి రాంమూర్తి, కొల్లిపాక రవి, పుల్లూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## కోర్టు విధులను బహిష్కరించిన భద్రాచలం బార్ అసోసియేషన్ అడ్వకేట్స్.

జనసముద్రం జూలై 8 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. సోమవారం స్థానిక భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు న్యాయవాదులు భద్రాచలం పట్టణానికి చెందిన న్యాయవాది కృష్ణ ప్రసాద్ పై కేసు నమోదు చేసి అతనిని భౌతికంగా దాడి చేసి గాయ పరిచి,చేతులకు సంకెళ్లు వేసి,పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి న్యాయవాది పరువుకు, హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన తీరుపై సంభందిత పోలీసులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందిగా న్యాయవాదులు అందరూ కోర్టు విధులను బహిష్కరించి, నినాదాలతో నిరసన తెలుపుతూ,ముక్తకంఠంతో ఖండించినారు. ఇట్టి విషయమై న్యాయవాదులు అందరూ కలిసి దాడి చేసిన ఘటనపై హైకోర్టు మరియు తెలంగాణ బార్ కౌన్సిల్ కు ఫిర్యాదు చేసి కారకుల పై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని,ఏ న్యాయవాదిపై అయినా ముమ్మందు ఇలాంటి ఘటనలకు పాల్పడితే న్యాయవాదములు ఐక్యమై ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించినారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు టీ చైతన్య, ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసచారి, ఉపాధ్యక్షులు ఎంవి రమణ, జాయింట్ సెక్రటరీ విద్యాధరి, ట్రెజరర్ బండారు రమేష్ బాబు, లైబ్రరీ సెక్రెటరీ పేరాల



వెంకటేశ్వర్లు, మరియు కార్యవర్గ సభ్యులు ఎం వి ప్రసాద్ రావు, పర్మిక సోమరాజు, కాపుల ప్రకాశరావు, పామర్తి తిరుమలరావు, కొలిచలం నవీన్ కుమార్ మరియు సీనియర్ న్యాయవాదులు కొడాలి శ్రీనివాసన్,రావి రామ్మోహన రావు, రేపూరి జయరాజు, శ్రీమన్నారాయణ, ఆవులూరి సత్యనారాయణ, పేరాల నాగరాజు, దన్నాన రాము,బండారు అరుణ్ చంద్, పడిసిరి శ్రీనివాసరావు, పాయం రవివర్మ, భాస్కర్ రావు, మల్లేష్, పులుసు తరుణి, కొండపల్లి మహేశ్వర రావు, యు గౌతమ్ కుమార్, సాధన పల్లి సతీష్, వర్ధన్,అరుణ శ్రీ,సంధ్య, భరణి కార్తీక్,కొర్సా నరేష్, ప్రవీణ్ కుమార్, సురేష్ మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

## వజ్రం కంటే విలువైనది పుస్తకం : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద




జనసముద్రం ప్రతినిధి కూకట్ పల్లి, జులై 08 126 - జగద్గిరిగుట్ట షిర్డీ హిల్స్ లో నూతంగా ఏర్పాటు చేసిన డా. బి.ఆర్.అంబేద్కర్ & బాబు జగ్జీవన్ రామ్ గ్రంథాలయ నిర్మాణ దాత దాసు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ వజ్రం కంటే విలువైనది పుస్తకం అని, దైనందిక జీవితంలో మానసిక ప్రశాంతతను పొందేందుకు మంచి పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, వేంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ఎత్తరి మారయ్య, యేసురత్నం, ఇందిరా గౌడ్, విఠల్, బ్రహ్మానంద చారి, భద్రప్ప, జైహింద్ రాంబాబు, అనిల్, ఎస్ రాజు, కరుణాకర్, నాగేష్, ఎస్.మహేందర్, స్వామి దాసు, ప్రభాకర్, నరేందర్, శ్రీ సాయి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ షిరిడి హిల్స్ అధ్యక్షులు సిహెచ్.దాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి ఎం.శేషు, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మారు మూలపల్లె లో సిసి కెమెరాలు ఏర్పాటు వాయిదా పద్ధతుల్లో కొని





జనసముద్రం ప్రతినిధి జులై 8,మంచిర్యాల జిల్లా : తాండూర్ మండలంలోని అచలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గంపల పల్లిలో తాండూర్ సిఐ కుమారస్వామి నాలుగు సిసి కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు అవసరమని ఒక్క సిసి కెమెరా వంద మందితో సమానం అని అన్నారు.

నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు ఎంతోగానో ఉపయోగపడతాయని సుమారు 20 వేల రూపాయలు ఖర్చు చేస్తే భద్రతా మీ సొంతం అని అన్నారు. కొన్ని కేసులలో ఐడెంటిఫై కాక చాలామంది బాధితులు నష్టపోయారని గ్రామస్తులతో ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్లో తెలిపారు. కుటుంబ సభ్యుల సలహా మేరకు బీర్కూరి నారాయణ ఆర్థిక పరిస్థితి భగలేకున్న వాయిద పద్దతిలో సిసి కెమెరాలు కొని గ్రామంలో బిగించడం చాలా సంతోషకరమని సిఐ పేర్కొన్నారు.

గ్రామస్తులంత ప్రతి ఇంటికి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## తుంగతుర్తిలో ఘనంగా వైఎస్ఆర్ 75 వ జయంతి వేడుకలు




తుంగతుర్తిప్రతినిధి,జులై 8 (జన సముద్రం న్యూస్ సూర్యాపేటజిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో లోక్ సభ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు తుంగతుర్తి చౌరస్తాలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వారిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండా రాజు మాట్లాడుతూ 58లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుంది అని ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా విద్యార్థుల జీవితాలు మార్చిన గొప్ప నాయకుడు వైఎస్ఆర్ మైనారిటీలకు 5శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత వైఎస్ఆర్ చెందుతుందని ఆయన ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో...... లోక్ సభ యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి, ఓరిగంటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండా రాజు, తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరబోయిన గంగరాజు యాదవ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, కటకం ఉప్పలయ్య, ఎండి అబ్దుల్, అక్కినపల్లి రాములు, కటకం వెంకటేశ్వర్లు, కటకం సూరయ్య, షేక్ మస్తాన్, ఎల్లయ్య, యాకయ్య, అక్కినపల్లి ఉపేందర్, బొంకూరి రంజిత్, మెంతబోయిన సవనయ్య, షేక్ కరీం, దేవరపు రమేష్, ఆడెపు ప్రసాద్, ప్రభాకర్, నవీన్, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు.

### యువతను విజ్ఞాన వంతులుగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.









జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 8 జూలై :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశము కల్పించే అంశాన్ని చాలా సీరియస్ గా తీసుకోవాలని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామీణ యువత ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వాళ్లను అలా వదిలేస్తే సమాజం ఇబ్బంది పడుతుందని వివరించారు.

ఇటీవలపంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి ఆయన బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే.

ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామీణఅభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఒక్క హైదరాబాదుకే పరిమితం చేయకుండా మొదట ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఉచితంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాబోయే వారం రోజుల్లోనే ప్రతి నియోజకవర్గం కేంద్రం లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించ బోతున్నట్టు తెలిపారు.

పోటీ పరీక్షల కోచింగ్ కు నిపుణులైన వారితో ఉచితంగాగ్రామీణయువతకుశిక్షణ ఇప్పించనున్నట్లు వివరించారు. ఈమేరకుహుజురాబాద్నియోజకవర్గం లో కూడా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం, సంబంధించిన అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు సమాచారం.

## తక్షణమే ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 08, కార్పొరేట్ ,ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చేయాలి మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలి, నాణ్యత పాటించాలి ప్రభుత్వ పాఠశాలలో స్కావేంజర్ పోస్టులు భర్తీ చేయాలి ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి పి డి ఎస్ యు, పి వై ఎల్ డిమాండ్ ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలి.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులను నియంత్రణ చేయాలని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు తిప్పారపు లక్ష్మణ్ పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మధిర పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించి



అనంతరం డిప్యూటీ తాసిల్దార్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మధిర మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యల తోటి సతమతమవుతున్న పరిస్థితి ఉందని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పాఠశాలలో పెట్టే మధ్యాహ్న భోజనం నిధులు పెంచి భోజనాన్ని నాణ్యతతో పెట్టాలని వారన్నారు మండలంలోఉన్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ అరికట్టాలని,పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాకేష్ ప్రవీణ్ అన్వేష్ రోహిత్ శర్మ అభిలాష్ సాయి నాగచరణ్ నోబుల్ పాల్గొన్నారు

## వైయస్ రాజశేఖరరెడ్డి 75 వ జయంతి వేడుకలు

జనసముద్రం// ప్రతినిధి// మునగాల// జూలై 08: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మరణీయం అని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు అన్నారు.

మండలంలో తాడ్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రీవర్యులు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 75 వ జాయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు హాజరు.అనంతరం అయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు



లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పిసిసి అధ్యక్షుడు గా, సిఎల్పీ నేత గా 2004లో 1400 కిలోమీటర్లు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వట్యావుల సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్, తాడ్వాయి సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు, కాంగ్రెస్ నాయకులు దేవరం సుధీర్ రెడ్డి, చిర్రా సైదులు,సోమపంగుగోపి,జిల్లేపల్లిబాలకృష్ణ,కోండమి దిగుర్వయ్య,కారింగుల వెంకన్న,కొల్లిశెట్టి నాగరాజు, జిల్లేపల్లివెంకటేష్,బహ్మయ్య,తదితరులుపాల్గొన్నారు.

## జేఎన్టీయూ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ గారిని కోరిన ఏపీ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కమిటీ

**జనసముద్రం న్యూస్,08జూలై,అనంతపురం.**

అనంతపురం నందు జేఎన్టీయూ పాలిటెక్నిక్ కాలేజ్ నందు విద్య అభ్యాస కోసం ఎంతోమంది విద్యార్థులు మారుమూల గ్రామాల నుండి వచ్చి విద్యను అభ్యసిస్తూ ఉంటారు కానీ పాలిటెక్నిక్ గవర్నమెంట్ హాస్టల్ నందు 120 సీట్లు మాత్రమే కేటాయించారు విద్యార్థులు హాస్టల్ కు ఎక్కువ రావడంతో దీని టార్గెట్ చేసుకొని జెఎన్టియు పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి బయట రెండు బిల్డింగ్లను అద్దెకు తీసుకొని 120 మంది విద్యార్థులు కాక దాదాపు 200 మంది విద్యార్థులను బయట బిల్డింగ్ లో పెట్టి గవర్నమెంట్ హాస్టల్ అని చెప్పుకుంటూ



నడుపుతున్నాడు తీసుకున్న బిల్డింగుల్లో కూడా సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు కొంతమంది విద్యార్థులు మాకు ఇబ్బందిగా ఉందని చెప్పినా కూడా పట్టించుకోలేదు మీకు అటెనేన్స్ తీసేస్తా మార్కులు తగ్గిస్తా అని బెదిరిస్తూ పబ్బం గడుపుతున్నాడని కావున జేఎన్టీయూ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి.ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు హనుమంతు. యువసేన జిల్లా అధ్యక్షులు రాళ్లపల్లి చంద్రశేఖర్.ఏపీ ఎమ్మార్పీఎస్ రాప్తాడు ఇంచార్జ్ తూముచెర్ల సాకే నరసింహులు. సీనియర్ నాయకులు లక్ష్మణ్. బండమీద పల్లి సంజీవ రాయుడు తదితరులు పాల్గొన్నారు

## వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలు చదువుతున్న పాఠశాలలో 60% ఫీజు రాయితీకల్పించాలి

**జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్)**

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు : ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 60 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పెద్దకడుబూరు గ్రామంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓలు సువర్ణల సునీయం, రామమ్మూర్తిలకు పాత్రికేయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాప్ యూనియన్ మండల అధ్యక్షులు రంగముని మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో గత కొన్ని ఏళ్లుగా జర్నలిస్టుల పిల్లలకు 60 శాతం ఫీజు రాయితీ ఇస్తున్నారని గుర్తు చేశారు. ఈ ఏడాది కూడా ప్రవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. ప్రవేట్, కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలు,



జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులతో సమావేశపరిచి ఫీజు రాయితీ ఇప్పించే విధంగా ఎంఈఓలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన మండల విద్యాధికారులు స్పందించి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాప్ మండల నాయకులు గణేష్, నరసింహ, రంగముని, భీమా, శివ, బజారి, ఋషి, సిసింద్రీ, ఆశీర్వాదం, రాజేష్, పాల్గొనడం జరిగింది.

# అమరావతి అభివృద్ధితో పాటుగా

## గుడివాడ అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తాను: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

జజనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జులై. 08.

**గుడివాడ సమస్యలపై ఏపీ సచివాలయంలో..... సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే రాము**

సీఎం చంద్రబాబు నాయుడుకు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసిన ఎమ్మెల్యే రాము.

గుడివాడ సమస్యలను సీఎం చంద్రబాబుకు వివరించిన ఎమ్మెల్యే రాము.

**అమరావతి అభివృద్ధిలో భాగంగా.... సిఆర్డిఏలో ఉన్న గుడివాడ అభివృద్ధికి తగు ప్రాధాన్యతనిస్తానని ఎమ్మెల్యే రాముకు చెప్పిన.....సీఎం చంద్రబాబు**

గుడివాడలో రోడ్ల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే రాము

సీఎంతో మాట్లాడిన విషయాలను మీడియాకు వివరించిన ఎమ్మెల్యే.

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాయింట్స్**

నేషనల్ హైవే పరిధిలో ఉన్న గుడివాడలోని బైపాస్ రోడ్ల, అభివృద్ధికి త్వరగతిన నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాను.



ఆర్ అండ్ బి శాఖ పరిధిలో ఉన్న అన్ని ప్రధాన రహదారులను బి.ఓ.టి పద్ధతిలో అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశాను.

గుడివాడలో ఐటి సేజ్ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడుని కోరగా....ఆయన సానుకూలంగా స్పందించారు....

గుడివాడలోని ముఖ్య సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లాను.

ఐదేళ్లవైకాపాపాలనలో రాష్ట్రం సర్వ నాశనమైందని.. గుడివాడలో పరిస్థితి ఇంకా దారుణంగా ఉందని చంద్రబాబు నాతో అన్నారు.

అమరావతి అభివృద్ధిలో భాగంగా, గుడివాడ అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తానని చంద్రబాబు అన్నారు.

నేను చెప్పిన సమస్యలన్నిటిని సీఎం చంద్రబాబు సావధానంగా విని.... పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

గుడివాడ ప్రజల కష్టాలు విని చంద్రబాబు బాధపడ్డారు..... సీఎం ఇచ్చిన భరోసాతో మరింత ఉత్సాహంగా పనిచేస్తాను.

నేను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఐ లవ్ గుడివాడ ప్రాజెక్టులో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రజల సహకారం ఉంటే , ఎన్నో ప్రాజెక్టులను గుడివాడ తీసుకొస్తాను.

నాకు రాజకీయాల కంటే, గుడివాడలో మార్పు తీసుకురావడమే ముఖ్యం. అన్నారు....

# యూనియన్ సభ్యులందరు ఐక్యతగా ఉండాలి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 9

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 స్టేట్ మరియు జిల్లా నాయకులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారిని మర్యాదపూర్వకంగా కలసిన అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారినీ, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జే.విల్సన్ రాజు , జిల్లా సెక్రెటరీ జే. గోవింద రావు ఏలూరు జిల్లా అధ్యక్షులు నల్ల అప్పారావు .బట్టువిజయవర్ధన్ బాబు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ,కాప నాగరాజు, బేబీ రవీంద్రబాబు ,ఏడుకొండలు , అర్బన్ ఆరోగ్య కార్యకర్తలు %దీ%. విజయ శ్యామల,, విజయ మేరీ, తదితరులు పాల్గొన్నారు అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతం కోసం ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్



వారు ఇచ్చిన ఉత్తర్వులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని, తెలియజేశారు, నల్ల అప్పారావు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా కొన్ని ఇబ్బందులు వలన యూనియన్ బలోపేతం చేయలేకపోయామని ఇప్పుడు అందరము కలిసి ఉన్నతమైన సేవలు అందించడానికి ప్రతి మెంబర్ కృషి చేయాలని తెలియజేశారు అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ వారు ఇచ్చిన సూచనలు మేరకు వైద్య ఆరోగ్య శాఖలో ఏటువంటి పొరపాట్లు లేకుండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నుండి అందరికీ న్యాయం చేకూర్చేలా చేస్తానని ఉద్యోగులు పట్ల క్రింది లెవెల్లో ఏవైనా సమస్యలు ఉంటే ప్రత్యక్షంగా నా ముందుకు తీసుకురావాలని వారు తెలియపరిచారు కలిసిన యూనియన్ నాయకులకు మంచి శుభవార్త చెప్పి ఉన్నారని ఈ యొక్క యూనియన్ కి మా కార్యాలయం నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు స్త్రీలు ఆరుబ కార్యకర్తలు పురుషులు ఎంపీహెచ్వోలు హెల్త్ సూపర్వైజర్స్ అందరూ పాల్గొనినారు

# ముంపు మండలాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన

## కుక్కునూరు మండలం ఇబ్రహీంపేటలో ప్రజల సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ కె. వెట్రిసెల్వి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 9

ప్రజలు అందించిన సమస్యలపై తప్పనిసరిగా పరిష్కారమయ్యేలా అధికారులతో సమన్వయము చేసుకుని నివేదిక అందించాలని తహసీల్దార్ కు కలెక్టర్ ఆదేశం

ఏలూరు/కుక్కునూరు, జులై, 8 : కుక్కునూరు మండలప్రజలసమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అధికారులను ఆదేశించారు.

కుక్కునూరు మండలం ఇబ్రహీంపేటలో సోమవారం పర్యటించి ప్రజల సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి కి స్థానిక ప్రజలు తమ సమస్యలను తెలియజేసుకున్నారు. కుక్కునూరు మండలంలోని గోదావరి నది గట్టుకు ఆనుకుని ఉన్న ప్రజలకు ప్రాజెక్ట్ నష్టపరిహారం అందలేదని స్థానిక ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముంపు మండలాల్లోని కొంత మంది ప్రజలకు సర్వే లో నమోదు చేయని కారణంగా పోలవరం ప్రాజెక్ట్ ప్యాకేజ్ నష్టపరిహారం అందలేదన్నారు. నిర్వాసితులకు పూర్తిస్థాయిలో ప్యాకేజ్ అందించిన తరువాత మాత్రమే కాలనీలకు తరలించాలి నిర్వాసితులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేవని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని



కోరారు. నిర్వాసితులకు భూమికి భూమి పరిహారం సక్రమంగా అందలేనిదన్నారు. పెద్దరాయిగూడెం లోని ఉన్నత పాఠశాలలో, బోరప్పాడు లోని పాఠశాలలో టాయిలెట్లు లేవని, ఉప్పెనపల్లి గ్రామంలోని పాఠశాలలో టాయిలెట్లు, త్రాగునీరు లేవని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యా శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. పీసా చట్టం ప్రకారం మండలం ఎటువంటి సమావేశం నిర్వహించలేదని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర విభజన సమయంలో తమ గ్రామంలో 3 ఫెజ్ విద్యుత్ కనెక్షన్ తొలగించారని, తమ పొలాలకు విద్యుత్ కనెక్షన్ లేక ఇబ్బంది పడుతున్నామని కలెక్టర్ ను స్థానిక రైతులు కోరగా వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అందించిన ప్రతీ సమస్యపై పరిష్కార చర్యలను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సమస్యలు పరిష్కారమయ్యేలా పర్యవేక్షించి, అనంతరం తనకు సవివరమైన నివేదిక అందించాలని మండల తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఆర్డీఓ కె. అద్దయ్య, డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ఉప రవాణా కమీషనర్ శాంతకుమారి, ఆర్టీఓ శ్రీహరి, గనుల శాఖ ఏడి జి. సునీల్ బాబు, తహసీల్దార్, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ ఆర్ జయంతి వేడుకలు

(జనసముద్రం న్యూస్ గోపాలపురంనియోజకవర్గం ప్రతినిధి )ద్వారకాతిరుమల, జూన్ 8 :

దివంగతనేత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు వైసిపి శ్రేణులుఘనంగా నిర్వహించారు. ద్వారకాతిరుమల గ్రామం ఉగాది మండపం ఎదురుగా వైయస్ కాంస్యవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ ను ద్వారకాతిరుమల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బొండాడ మోహిని వెంకన్న బాబు. కట్ చేశారు. ఈ సందర్భంగా. బొండాడ మోహిని వెంకన్న బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి తన పరిపాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో ఆత్మ బంధువుగా నిలిచారని ఆయన



స్వర్గస్తులై. 15 సంవత్సరాల అవుతున్న ఇప్పటికి కూడా మన మధ్య ఆయన సజీవంగానే ఉన్నట్లు ఉంటుందని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అందించిన పాలన ప్రతి కుటుంబంలో సంతోషాలనింపిందని అందుకేనేటికీప్రజల హృదయాలలో ఆత్మబంధువుగా నిలిచారని అన్నారు. ద్వారకాతిరుమల మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తమ అభిమాన నేతకు నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమాలలో. ఫైనాన్స్ డైరెక్టర్లు. జడ్పీటీసీలు, మండల పార్టీ కన్వీనర్లు, గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, వైస్ ప్రెసిడెంట్. వార్డ్ మెంబర్స్ గ్రామ పార్టీ కన్వీనర్లు,పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానూలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత ఇసుకపై ప్రభుత్వం కీలక ఆదేశాలు

**- ఇక పై ఏపీ లో ఇసుక ఫ్రీ**

**- చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బ్రహ్మారెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం**

జనసముద్రంన్యూస్, జూలై 8, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం నుంచి ఏపీ లో ప్రభుత్వం తరపున భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా ఇసుక పంపిణీ చేయడం జరిగింది. కావున మాచర్ల పట్టణ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణ తాపి వర్కర్లు, యూనియన్లు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. అలాగే మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చిత్ర పటానికి నాయకులు, కార్యకర్తలు



పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు , ఎస్.డి.బాషా మేస్త్రి , బత్తిన శ్రీనివాసరావు, మంచికల్లు శ్రీనివాసరావు, దాసి శ్రీనివాసరావు, విష్ణు మొలకల అప్పారావు, భరస వెంకన్న బాబు, మాచర్ల చిన్న చక్రయ్య , బుడిగి చిన్న శేషు, ఉప్పుతోళ్లఆంజనేయులు,ఉప్పుతోళ్లదుర్గారావుపాల్గొన్నారు.

# 14,15 వార్డు లలో సమస్యలను పరిశీలించిన కొమెర

జనసముద్రంన్యూస్, జూలై 8, పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణం.

మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు సోమవారం 14&15 వ వార్డులలో సమస్య ఉన్నదని తెలుసుకొని పరిశీలించటం జరిగింది. ఆయా వార్డులలో నివాసూ ఉంటున్న మహిళలు సమస్యలను మాచర్ల టౌన్ అధ్యక్షులు కొమెర దుర్గారావు కి చెప్పుకున్నారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని దుర్గారావు తెలియజేశారు.



# ఉచిత ఇసుక విధానం హర్షినియము

## రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి



జనసముద్రంప్రతినిధి, పెద్దకడబూరు,జూలై 8 :

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం హర్షించదగ్గ విషయమని రమాకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం వలన రాష్ట్రంలో కుంటు పడిన నిర్మాణరంగం పూర్తిగా కోలుకుంటుంది. గత ప్రభుత్వం అవలంబించిన ఇసుక టెండర్ల వలన ఎంతోమంది భవన నిర్మాణ కార్మికులు, ఇసుక రవాణా కార్మికులు, నిర్మాణరంగంపై ఆధారపడిన అనేకమంది కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడ్డారు మరియు అభివృద్ధి ఆగిపోయింది. వైఎస్ఆర్ సీపీ నాయకులు మాత్రమే కోట్ల కోట్ల అక్రమంగా గడించారు. ప్రస్తుత బాబు అవలంబిస్తున్న ఉచిత ఇసుక విధానం వలన ఎంతోమంది బాగుపడడమే గాక రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది. దీనికి ప్రజలంతా ఎంతో సంతోషిస్తున్నారు, బాబు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ఒక్కొక్కటి, ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు.

# నిర్మాణ రంగానికి మంచి రోజులు వచ్చాయి

## జనసేన మండల నాయకులు జిలకర గణేష్

జనసముద్రంప్రతినిధి, పెద్దకడబూరు,జూలై 8 :



కుటమీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ఇసుక సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించడంతో రాష్ట్రంలోని కార్మికులు కళ్ళలో ఆనందం వెలు విరుస్తుంది. ఉచిత ఇసుక విధానం వలన రాష్ట్రంలో కుంటు పడిన నిర్మాణరంగం పూర్తిగా కోలుకుంటుందని అన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి దక్కుతుందని అన్నారు. గతంలో గత ప్రభుత్వం ఇసుకను అధిక ధరలకు అమ్మడం వలన ఎంతోమంది భవననిర్మాణ కార్మికులు, ఇసుక రవాణా కార్మికులు, నిర్మాణరంగంపై ఆధారపడి, ఉపాధి లేక రోడ్డున పడ్డ కార్మికులకు మద్దతుగా విశాఖపట్నంలో ధవళేశ్వరం బ్యారేజ్ పైన లాంగ్ మార్చ్ నిర్వహించి అండగా నిలబడ్డట్టు గుర్తు చేశారు. గత ప్రభుత్వం అవలంబించిన ఇసుక టెండర్ల వల్ల వైఎస్ఆర్ సీపీ నాయకులు మాత్రమే కోట్ల కోట్ల అక్రమంగా సంపాదించారని అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉచిత ఇసుక విధానం వలన ఎంతోమంది బాగుపడడమే గాక, రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది. దీనికి ప్రజలంతా ఎంతో సంతోషిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ఒక్కొక్కటి, ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల ఇసుకరీచులు లేని కారణంతో స్టాక్ యార్డులను ఉంచి, అక్కడి నుంచి వినియోగదారులకు సరఫరా చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు.కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని అన్నారు.

# ఎస్ ఏ ఎల్ సి చర్చ్ పి. సి. సి. మెంబర్ అన్నదానం

## రేహాన్ తేజ్ పుట్టినరోజు వేడుకలు



రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జులై 8

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పట్టణం ప్రధాన ఎస్ ఏ ఎల్ సి చర్చ్ పిసిసి మెంబర్ సౌడవరం భాస్కర్ సౌడవరం సుమ దంపతుల ముద్దుల కుమారుడు సౌడ వరం రేహాన్ పుట్టినరోజు సందర్భంగా ఓబులవారిపల్లి మండలం ముక్కావారి పల్లి క్రాస్ నుండి 2.5కీ.మీ దూరం అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో చిరంజీవి రేహాన్ తేజ్ పుట్టినరోజు వేడుకలు జరిపించి రేహాన్ తేజ్ అవ్వ తాతలు సౌడవరం దేవదాస్ సౌడవరం మరియమ్మ మరియు అత్తయ్యల మామయ్యలు సాల్మన్ రాజ్ - విజయలక్ష్మి అజయ్ జెండర్-మీనా కుమారి రమేష్-మంజుల , రేహాన్ తేజ్ పుట్టినరోజు వేడుకలను జరిపించి అందరూ కలిసి జీవనజ్యోతి ఆనంద నిలయము నందు అద్భుతమైన మహోన్నత అన్నదానం జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ చిరంజీవి రేహాన్ తేజ్ వారికి ప్రత్యేకమైన పుట్టినరోజు వేడుకలు తెలిపారు వారి కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేకమైన హృదయపూర్వక వందనాలు తెలిపారు.

ఇలాగే ఎవరైనా ప్రాంతం వర్గం తేడా లేకుండా కులం మతం తేడా లేకుండా అన్ని ప్రాంతాల వారు అన్ని వర్గాల వారు అన్ని మతాలవారు అన్నదానం జరిపించు మనసున్న దాతలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

9703105755,9014184279

9440883354,8501005384

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# 15 మంది ఆశ వర్కర్లను తొలగించాలి.

## మన్యం గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు.

జనసముద్రం న్యూస్.పాచిపెంట మండలం.
తేదీ :8 జూలై 2024.

పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం లోగల పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 12 మంది ఆశ వర్కర్లు మరియు గురువు నాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మూడు మంది ఆశా వర్కర్లను ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం నియమించకుండా ఆయా కేంద్రాల్లో వైద్యాధికారుల ఇష్టానుసారంగా డబ్బులు వసూళు చేసి 15 మంది ఆశా వర్కర్లను నియమించారు. వీరిని ప్రభుత్వ నోటిఫికేషన్ లేకుండా ఎలా నియమించారో తెలపాలనే పార్వతీపురం ఐ.టీ.డీ.ఏ ప్రాజెక్ట్ అధికారికి ఒక వినతి పత్రం సమర్పించడం జరిగిందని మన్యం గిరిజన సేవా సంఘం అధ్యక్షులు మంచాల ఈశ్వరరావు డిమాండ్ చేస్తూ తక్షణమే పాచిపెంట మండలం గురువు



నాయుడుపేట, పాచిపెంట పి.హెచ్.సి వైద్యా అధికారులపై తగు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారని తెలిపారు. వెంటనే 15 మంది ఆశ వర్కర్లను తొలగించాలని డిమాండ్ చేశారు.

# ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసిన వైఎస్సార్





జనసముద్రం న్యూస్,జూన్ 8 పుల్లల చెరువు.
మాజీముఖ్యమంత్రి,దివంగతనేత డాక్టర్.వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేశారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఉడుముల.శ్రీనివాస రెడ్డి అన్నారు.
మండలకేంద్రమైన పుల్లల చెరువు లో దివంగత నేత వైఎస్సార్ 75 వ జయంతి వేడుకలను వైసిపి శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు.వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఉడుముల.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,వైఎస్సార్ పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడన్నారు.
ఆరోగ్యశ్రీ,ఫీజు రీ ఎంబర్స్మెంట్ పథకాలవల్ల ఎంతోమంది ఆరోగ్యం బాగుపడడమేకాక,పేద విద్యార్థుల ఉన్నత చదువులు ఉపయోగపడ్డాయన్నారు.ఎంతో మంది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలాడన్నారు.ఆయన ఆశయాల కనుగుణంగా నడచు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు,ఉమామహేశ్వర్ రెడ్డి, దోమకాల వెంకటేశ్వర్లు, రోసిరెడ్డి, సుబ్బయ్య, చాపల మడుగు సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, పుల్లల చెరువు సొసైటీ చైర్మన్ ఏ గాలి రెడ్డి, సొసైటీ డైరెక్టర్ కే జానకి రఘు, ఎస్కే బాజీ నాయకులు ఆవుల కోటిరెడ్డి, కుడుముల కాశయ్య దాసి హనుమంతరావు, కాసా హనుమంతరావు, దూదేకుల కాసిం,కే దినేష్, కే సుందర రావు, ఎం వాసు, గొడుగు ఆంజనేయులు వంకర బోయిన అంజి, మహిళా నాయకురాలు వేముల రవణమ్మ, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ బీరప్పస్వామి దేవాలయ నిర్మాణం నకు 44 వేల రూపాయల విరాళం

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు ,జూన్ 8 :
కర్నూలు జిల్లా కురువ సంఘం అద్వర్యం లో పెద్దపాడు సమీపం లోని ఆదర్శ పాఠశాల పక్కన నిర్మాణం లో ఉన్న శ్రీ భీరలింగేశ్వర స్వామి దేవాలయము నిర్మాణం కోసం గూడూరు మండలం కే .నాగలాపురం నకు చెందిన సుంకన్న ఆదివారం ఉదయం 44 వేల రూపాయల నగదును అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న కర్నూలు జిల్లా కురువ సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం .కే



.రంగస్వామి ,జిల్లా ఉపాధ్యక్షులు బి .వెంకటేశ్వర్లు చేతికి నగదు అందజేశారు .ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం .కే .రంగస్వామి మాట్లాడుతూ దాతల సహకారంతో గోపురం నిర్మాణం మరియు అమీలియా హాస్పిటల్ అధినేత డా .ప్రసాద్ గారి సహకారంతో ప్రహారీగోడ .నిర్మాణం పూర్తి అయినదని మిగతా నిర్మాణ పనులు చాల ఉన్నాయని దాతలు ముందుకు వచ్చి నిర్మాణం కోసం భూరి విరాళాలు అందజెసి సహకరించవలెనని కోరారు . ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు కొత్తపల్లె దేవేంద్ర ,పెద్దపాడు పుల్లన్న , బి .సి .తిరుపాలు ,నగర అధ్యక్షులు తవుడు శ్రీనివాసులు ,తదితరులు పాల్గొన్నారు .

# మాచర్ల ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో


## ఘనంగా నిర్వహించిన మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు.



జనసముద్రంన్యూస్ , పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 08.
మాచర్ల పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు రూబేను మాట్లాడుతూ, పేదవాడి ప్రాణాలకు భరోసా ఇచ్చి ఆరోగ్యశ్రీ పథకానికి ప్రదాత, చిల్లులు పడ్డ పసిపిల్లల గుండెలకు జీవం పోసి, దివ్యాంగులకు 6000 పెన్షన్ కోసం ఉద్యమించి, ఆకలి అయిన భరిస్తాము, అవమానాన్ని సహించమని, ఆత్మగౌరవాన్ని లక్షల మందిలో నింపి ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్న మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 1994 జులై 07, తేదీన 20 మందితో కూడిన ఉద్యమం నేటికి 30 సంవత్సరాలుగా ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూనే ఉంది. ఈ పార్లమెంట్ లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మాచర్ల డానియల్, మాచర్ల వాసు, కొండూరు లెనిన్ బాబు, కలివెల రమేష్ , కోకా డేవిడ్, బుల్లెద్దుల శివ, సందీప్, మల్లయ్య, యాకోబు, మరియబాబు, కొమ్ము రాజు, గుద్దుల దిబ్బయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి కార్యకర్తకు ఆర్థిక సాయం

జన సముద్రం న్యూస్,జూన్ 8 పుల్లల చెరువు
టిడిపి కార్యకర్తల దాడి లో గాయపడ్డ వైసిపి కార్యకర్తలకు వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి 50 వేల ఆర్థిక సాయాన్ని అందించారు.ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో శతకొడు గ్రామంలో టిడిపి కార్యకర్తల దాడిలో వైసిపి కార్యకర్త కిలారి.కృష్ణతో పాటు మరి కొందఱు గాయాపడ్డారు.విషయం తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం



ప్రకటించారు.ఎర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ 50 వేల రూపాయలను బాధిత కుటుంబాలకు అందజేశారు.వైసిపి కార్యకర్తలు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎంఎల్ఏ చంద్రశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి దంపతులు, నాయకులు జానకి రఘు, రోసి రెడ్డి, సుబ్బయ్య, జెక్కే వెంకటేశ్వర్లు, బ్రహ్మారెడ్డి,సర్పంచ్, స్థానిక వైసిపి నాయకులు, పాల్గొన్నారు

# మాచర్ల పట్టణంలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు

జనసముద్రంన్యూస్, జులై 8, మాచర్ల.
మాచర్ల పట్టణంలో సోమవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ రూపాయి డాక్టర్ గా పులివెందులలో ఆయన ప్రయాణం మొదలుపెట్టి అక్కడనుండి రాజకీయాల్లోకి రావాలి పేద ప్రజలకు మంచి చేయాలని ఒక ఉద్దేశంతో 1978లో వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయాల్లో ప్రవేశించటం జరిగింది. అప్పటినుండి ఆయన అంచలంచెలుగా ఎదిగి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా 2004 నుండి 2009 వరకు మహత్తర కార్యక్రమాలు, పేదవారికి ప్రాణం పోసే ఆరోగ్య శ్రీ పథకం దేశంలో మొట్టమొదటిసారిగా తీసుకువచ్చిన నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి. ప్రతి పేదవాడు తన పిల్లలను ఉన్నతమైన చదువులు ఉచితంగా చదువుకునే ఫీజు రియంబర్స్మెంట్ పథకం కావచ్చు అనేక ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు గా మార్చి పేదవాళ్ల ఇళ్ళను ఆంధ్ర రాష్ట్రంలో శాశ్వత భవంతులుగా నిర్మించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి ది ఈరోజు మనం చూస్తున్నాం అభివృద్ధి




చెందిన ఆంధ్ర రాష్ట్రాన్ని. ఇలా అనేక కార్యక్రమాలు చేసి 2009లో మరోసారి ప్రజల మన్ననలు పొంది ముఖ్యమంత్రి అయ్యాడు. దురదృష్టం దేవుడు చిన్నచూపు చూడటం వలన ఆయన మనకు దూరం అయ్యాడు. దూరం అయినాసరే మహానుభావులు,మహా వ్యక్తులు, నాయకులు ప్రజల హృదయాల్లో స్థిర స్థాయిగా నిలిచిపోతారు అనడానికి ఉదాహరణ మన వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పలువురు వైసీపీ సీనియర్ నాయకులు అన్నారు. ఆరోగ్యశ్రీ ఉన్నంతకాలం ఫీజు రియంబర్స్ ఉన్నంతకాలం రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా ఉంటారు. ఇప్పుడు ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి అనేక కార్యక్రమాలు చేసుకుంటూ వచ్చాడు . మళ్లీ వస్తాడు నాలుగు మంచి పనులు చేయటానికి ఆయన తాపత్రయం అంతా ఏది ఏమైనా రాజశేఖర్ రెడ్డి ఈ 75వ జయంతి వేడుకలు రాజశేఖర్ రెడ్డిని మరోసారి ఆంధ్ర రాష్ట్రం ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఇటు ఆంధ్ర రాష్ట్రం కావచ్చు అటు తెలంగాణ కావచ్చు గుర్తు చేసుకుంటాయి. మహానుభావుడు ఇంకా ఉండి ఉంటే ఎన్నో మంచి కార్యక్రమాలు ఈ ప్రాంతంలో జరిగేవని మరోసారి ఘనంగ నివాళులర్పిస్తూ జోహార్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 08
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ అన్నారు. ఆదివారం మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర పట్టణం, మండలంలో మంజూరైన 5,40,000 రూ.ల విలువగల 13 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా మాట్లాడుతూ..**

మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క గారి సిఫార్సు మేరకు మధిర



మండలం, పట్టణంలో లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం సీఎం సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు.సీఎంరిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు మున్సిపల్ కౌన్సిలర్లు కోన ధని కుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, మువ్వ వెంకయ్య బాబు, బాలు నాయక్, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, పల్లపోతు ప్రసాదరావు, సిద్ధంశెట్టి సందీప్, జింకల కోటేశ్వరరావు పుల్లూరి బాబు, దూదేకుల జానీ, షేక్ షన్ను, గుండె మెడ బాలాజీ, తుమ్మల శ్రీనివాసరావు మరియు పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# నిర్మాణ రంగానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వల్ల మంచి రోజులు వచ్చాయి

(జనసముద్రం న్యూస్ గోపాలపురంనియోజకవర్గం ప్రతినిధి )ద్వారకాతిరుమల, జులై 8 :
ద్వారకాతిరుమల గ్రామం శ్రీ వైష్ణవి కళ్యాణ ఫంక్షన్ హాల్ నందు సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న. టిడిపి నేతలుమాట్లాడుతూ
కుటమీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ఇసుక సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించడంతో రాష్ట్రంలోని కార్మికులు కళ్ళలో ఆనందం.ఉచిత ఇసుక విధానం వలన రాష్ట్రంలో కుంటు పడిన నిర్మాణరంగం పూర్తిగా కోలుకుంటుందని.
ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి.దక్కుతుందని గత ప్రభుత్వం ఇసుకను అధిక ధరలకు అమ్మడం వలన ఎంతోమంది భవననిర్మాణ కార్మికులు,




ఇసుక రవాణా కార్మికులు, నిర్మాణరంగంపై ఆధారపడి, ఉపాధి లేక రోడ్డున పడ్డ కార్మికులకు మద్దతుగా గత ప్రభుత్వం అవలంబించిన ఇసుక టెండర్ల వల్ల వైఎస్ఆర్ సీపీ నాయకులు మాత్రమే కోట్ల కోట్ల అక్రమంగా సంపాదించారని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉచిత ఇసుక విధానం వలన ఎంతోమంది బాగుపడడమే గాక, రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది. దీనికి ప్రజలంతా ఎంతో సంతోషిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ఒక్కొక్కటి గా, అమలు చేస్తున్నారని . రాష్ట్రంలో పలుచోట్ల ఇసుకరీచులు లేని కారణంతో స్టాక్ యార్డులనుఉంచి,అక్కడినుంచి వినియోగదారులకు సరఫరా చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని.కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధివైపుపరుగులుపెడుతుందనిద్వారకాతిరుమల ఎన్డీఏ కూటమి టిడిపి నేతలు గోపాలపురం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, ఏలూరు జిల్లా టిడిపి కార్యదర్శి కూరాకులబుజ్జి యాదవ్,సీనియర్‌నాయకులుగువ్వలమావుళ్ళరావు, అన్నారు.
ఈ కార్యక్రమంలో. భవన నిర్మాణకార్మికులు, బెజవాడ ఓం కార్, రవి, చిలకా రెడ్డి, పాల్గొన్నారు

# డీఎస్సీ పరీక్షల నిర్వహణపై ప్రభుత్వం కీలక ప్రకటన విడుదల


## ఈనెల 11 నుండి డీఎస్సీ హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలి




జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 8 జూలై
తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలంటూ ఆందోళన చేస్తుండగా డీఎస్సీ పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ స్పందించింది.
డీఎస్సీ పరీక్షలు యధాతథంగా నిర్వహిస్తామని ప్రకటించింది. ఈనెల 18 నుండి ఆగస్టు 5 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపింది.
ఈనెల 11న సాయంత్రం 5 గంటల నుండి అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలని



వెల్లడించింది.
డీఎస్సీ పరీక్షల షెడ్యూలును ప్రభుత్వం ఈ విధంగా ప్రకటించింది.
జూలై 18–మొదటి షిఫ్ట్ లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, సెకండ్ షిఫ్ట్ లో స్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్
జూలై 19– సెకండరీ గ్రేడ్ టీచర్,



జూలై 20–యస్.జి.టి. , సెకండరీ గ్రేడ్ ఫిజికల్, స్పెషల్ ఎడ్యుకేషన్
జూలై 22– స్కూల్ అసిస్టెంట్ గణితం
జూలై 24– స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం
జూలై 26– తెలుగు భాషా పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్
జూలై 30– స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# వాల్టర్ డివిజన్ తో కూడిన విశాఖ రైల్వే జోన్ పనులు వెంటనే ప్రారంభించాలి:సిపిఎం డిమాండ్

జనసముద్రం న్యూస్
,జగదాంబ జంక్షన్,విశాఖపట్నం, 8జూలై,

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ రైల్వే జోన్ ప్రస్తావనే ఇటీవల లేకపోవడం విచారకరం. గత ఐదు సంవత్సరాల నుండి విశాఖకు రైల్వే జోన్ కేటాయించామని కేంద్రప్రభుత్వం పదే పదే ప్రకటనలు చేసింది. కాని పనులు మాత్రం అంగుళం కూడా ప్రారంభం కాలేదు. ఓఎస్‌డిని నియమించారు. కాని అసలు రైల్వే జోన్ పనులు చేయించే జనరల్ మేనేజర్‌ని నేటికీ నియమించలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించలేదని బిజెపి నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం ఆరిలోవ వద్ద స్థలం కేటాయించామని వైఎస్ఆర్ నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించారు. కొత్తప్రభుత్వాలు ఏర్పడిన తరువాత ఎందుకు నోరు మెదపడం లేదు? విశాఖ రైల్వే జోన్ మొదటి డిపిఆర్‌లోని విశాఖ రైల్వే స్టేషన్ చుట్టూ రైల్వే జోన్‌కు కావాల్సిన సుమారు 25ఎకరాల భూములున్నాయని స్పష్టం చేసారు. విశాఖనగరం నడిబొడ్డున ఉన్న రైల్వే స్థలాలను అమ్ముకోవాలనే దురుద్దేశంతోనే బిజెపి నాయకులు ఆరిలోవలోనే రైల్వే జోన్ కార్యాలయాన్ని పెట్టాలని వాదన చేస్తున్నారు. బిజెపి నాయకుల ఈ వాదనను




సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీవెళ్ళి ప్రధానమంత్రిని కలిసినప్పుడు చర్చించిన రాష్ట్ర సమస్యల్లో విశాఖ స్టీల్‌ప్లాంట్, విశాఖ రైల్వేజోన్‌లకు సంభందించి ఏమి చర్చించలేదని ఎందుకు చర్చించలేదని తాము సిపిఎం పార్టీ గా ప్రశ్నిస్తున్నాం.

దేశంలో రైల్వే జోన్లు ఉన్నచోటే రైల్వే డివిజన్ కార్యాలయాలు కూడా ఉన్నాయి. కాని రైల్వే మంత్రిత్వశాఖ విశాఖ రైల్వే డివిజన్‌ను విజయవాడకు తరలించే ప్రతిపాదనను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. డివిజన్ పరిధిలో ఉండవలసిన ఎలక్ట్రికల్, డీజిల్, కోచ్ కాంప్లెక్స్‌లన్నీ విశాఖలోనే ఉన్నాయి. ఉన్నతాధికారుల డివిజన్ కార్యాలయాన్ని తరలించడం ద్వారా వారు విజయవాడ నుండి తరుచుగా రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వాల్టర్ రైల్వే డివిజన్‌ను విశాఖలోనే ఉంచాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. విశాఖలో పనిచేస్తున్న సుమారు ఐదువేల మంది పైగా రైల్వే అధికారులు, కార్మికులను కావాలని రైల్వేశాఖ ఇబ్బందులకు గురిచేయవద్దని కోరుతున్నాము.

విశాఖ కేంద్రం రోడ్డు, రైల్వే, విమాన కూడలిగా ఉంది. అందువలనే సముద్రతీరాన ఉన్న విశాఖపట్నం రాష్ట్రంలో అన్ని నగరాల కంటే వేగంగా అభివృద్ధి చెందుతున్నది. రైల్వే కూడలిగా ఉన్నా జోన్ కార్యాలయం లేనందున విశాఖలోని ప్రధాన పరిశ్రమల్కైన విశాఖ స్టీల్, విశాఖపోర్టు, బెల్‌లాంటిపరిశ్రమలకుఇబ్బందులుకలుగుతున్నాయి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్రతిరోజూ రావాల్సిన కనీసం 8 రేక్‌లు బదులు కేవలం ఇటీవల రెండు రేక్‌లు మాత్రమే వస్తున్నాయి. రైల్వేలో నిర్ణయాలు చేసే అధికారం జోనల్ అధికారులకే ఉంది. అందువల్ల విశాఖలోని పరిశ్రమలన్నీతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తక్షణమే వాల్టైర్ డివిజన్ తో కూడిన రైల్వే జోన్ పనులు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వ రైల్వేశాఖను సిపిఎం డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వంపైరైల్వేజోన్‌పనులుప్రారంభించడానికి కేంద్రప్రభుత్వాన్ని వత్తిడిచేయాలని కోరుతున్నాం.

# పట్టిసీమతో కృష్ణా డెల్టా సస్యశ్యామలం అవుతుందని, చంద్రబాబు ముందు చూపుకు అన్నదాతల్లో ఆనందం వెల్లి వెరిస్తోంది: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జులై. 08.

**సోమవారం ఇబ్రహీంపట్నం గోదావరి,కృష్ణా నదుల పవిత్ర సంగమం వద్ద గోదావరి జలాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము**

ముందుగా నదీ జలాల అనుసంధాన ప్రాంతంలో దేవతామూర్తుల చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన...... జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, మాజీ మంత్రి దేవినేని ఉమ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.

అనంతరం మేళతాళాల ఊరేగింపుతో...

.. గోదావరి జలాలు కృష్ణా నదిలో కలుస్తున్న పవిత్ర సంగమం వద్దకు చేరుకున్న నాయకులు.

మంత్రి రామానాయుడు, ఎంపీ కేసినేని చిన్ని, మాజీ మంత్రి ఉమాతో కలిసి గోదావరి జలాలకు హారతులిచ్చి.... పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము.

నదీ జలాలను శిరస్సుపై చల్లుకున్న నాయకులు.

పూజా కార్యక్రమాల అనంతరం మీడియా



సమావేశంలో పాల్గొన్న నాయకులు.

**రైతన్నలకు సాగునీరు అందించే పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం,తన అదృష్టం: ఎమ్మెల్యే రాము**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్**

దీక్ష, దక్షతకు, సీఎం చంద్రబాబు ముందుచూపుకు పట్టిసీమ నిదర్శనం.

నదులఅనుసంధానంద్వారాకరవునిర్మూలించవచ్చని కెయల్ రావు చెప్పారని, దానిని అమలు చేసి రైతులకు నీరు ఇచ్చిన గొప్ప నేత చంద్రబాబు.

వృధా అవుతున్న గోదావరి నీరుని కృష్ణాడెల్టా కు, మల్లించడంతో ఇక్కడి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.

మా గుడివాడ ప్రాంతంలోనే సాగునీటి కోసం.... రైతులు ఎదురుచూస్తున్నారు.... గోదావరి నీటితో రైతన్నల సాగునీరు కష్టాలు తీరుతాయి.

పోలవరం ఆలస్యం అవుతుందనే, గోదావరి నీరు వృధా కాకుండా.... చంద్రబాబు పట్టిసీమ నిర్మించారు... గోదావరి నీటిని, కృష్ణా నదిలో కలపడం గొప్ప విషయం.

పట్టిసీమ కాదు ఒట్టిసీమ అన్న జగన్ రాజకీయాలకు అనర్హుడు ,కనీసం అవగాహన లేకుండా ప్రాజెక్టులను పూర్తిగా నాశనం చేశారు.

పట్టిసీమ లేకపోతే అసలు కృష్ణా డెల్టా పరిస్థితి ఏమిటో అందరూ ఆలోచన చేయాలి.

గత ఐదెళ్లల్లో జగన్ పాలనలో పులిచింతలను కూడా ఎండ పెట్టారు.

పోలవరం పూర్తి అయ్యే వరకు పట్టిసీమ డెల్టాని కాపాడుతుంది, మరో మూడు రోజుల తరువాత సాగు,తాగునీరుకిందప్రాంతాలకువిడుదలవుతుంది.

# విశాఖ ఉక్కు - తెలుగు ప్రజల హక్కు" - నినదించిన ప్రవాసాంధ్రులు

జనసముద్రం న్యూస్,
దల్లాస్(అమెరికా),విశాఖ బ్యూరో,8జూలై

టెక్సాస్ రాష్ట్రం డల్లాసు నగర పరిధిలో గల ప్రముఖ ప్రవాసాంధ్ర మిత్రులు, చిన్నారులు, ఆయా తెలుగు సంఘాల ప్రతినిధులు, విశాఖ ఉక్కు పరిశ్రమకు సేవలందించిన పూర్వ కార్మికులు, నేటికీ దానిలో సేవలందిస్తున్న వారు , వామపక్ష ప్రగతిశీలవాదులు, ఔత్సాహికులు స్థానిక థామస్ జెఫర్సన్ పార్కుకు విచ్చేసి "విశాఖ ఉక్కు, తెలుగు వారి హక్కు" అనే సంఘీభావ ప్రకటన సభను సంపూర్ణంగా జయప్రదం చేశారు. తెలుగు వారి పోరాటాల ఫలితంగానే ఆవిర్భవించి, అదే తెలుగువారి నిరంతర పోరాటాల క్రమంలోనే తన హక్కులు సాధించి, ఇప్పుడు పరిశ్రమ మనుగడ కోసం తిరిగి పోరాటాలనే ఆశ్రయిస్తున్న ఒక ప్రజా పారిశ్రామిక సంస్థగా, కాలగమనంలో అడుగడుగునా జరిగిన ఎందరో త్యాగధనుల ఫలంగా వర్ధిల్లుతున్న శ్రమైక జీవన చిహ్నం విశాఖ ఉక్కు అని, దాన్ని ప్రైవేటు వారి హస్తగతం చేసేందుకు వ్యతిరేకంగా తమగొంతుకను కూడా బిగ్గరగా వినిపించగలమని ప్రవాసాంధ్రులు ముక్తకంఠంతో నినదించారు

ముందుగా జెఫర్సన్ పార్కులోని గాంధీ విగ్రహానికి పుష్పగుచ్చసమర్పణ చేశారు స్థానిక ఐర్వింగ్ నగర ప్రముఖులు ఖలీల్ అహ్మద్, పూర్వ పాత్రికేయులు ప్రవాసాంధ్ర ప్రముఖులు దాసరి కృష్ణమోహన్ గారు. సభకు అధ్యక్షత వహిస్తూ లెనిన్ బాబు వేముల మాట్లాడుతూ కొన్ని సంస్థల ఆవశ్యకతను కేవలం లాభనష్టాల గణాంకాలతో తూకం వేయలేమని, అపూర్వ త్యాగాల చారిత్రక నేపథ్యం ఆపాదించుకున్న విశాఖ ఉక్కు తెలుగు వారి దీక్షకు, పట్టుదలకు తార్కాణంగా, సాధారణ ప్రజలను తరాలు తరాలుగా ప్రేరణ కల్పించే కారకంగా పరిగణించాలని తెలిపారు.

తరవాత చిన్నారులు సమన్విత మాడా, సాహితి వేముల, సింధూర వేముల మహాకవి రాయప్రోలు వారి "ఏ దేశ మేగినా" గేయంతో ప్రసంగాల పరంపర మొదలయింది. ముందుగా ప్రస్తుత విశాఖ ఉక్కు ఐక్య కార్యాచరణ వేదిక నాయకులు కే ఎమ్ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ , విశాఖ




ఉక్కు ప్రైవేటుపరం చేయ తలపెట్టిన కేంద్ర ప్రభుత్వం తాము చెప్పే కారణాలను ఈమధ్యనే తిరిగిఅధికారంలోకివచ్చిననేపథ్యంలోపునరాలోచించుకోవాలని , ముడి ఇనుము ఇవ్వగలిగే గనులను తెలుగువారికేకల్పించినష్టాలనుపూడ్చప్రయత్నించాలని, ఎంతో విలువచేసే సువిశాల బహుళ ప్రయోజన సాధక పరిశ్రమను అతి తక్కువ విలవకే ప్రైవేటుకు కట్టబెట్ట తలపెట్టిన ప్రభుత్వానిది అధర్మమని వివరించారు.

అమెరికా జాతీయ స్థాయి తెలుగు సంఘం నాట్స్ సంస్థ నాయకులు ప్రముఖ ప్రవాసాంధ్రులు నూతి బాపయ్య గారు మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు, మేధావులు ప్రాణత్యాగం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు తెలుగు వారి ఒక గొప్ప విజయ గాథగా అభివర్ణించారు. ప్రజాహితం కోరి తమ సొంత భూములను సైతం పెద్ద సంఖ్యలో విశాఖ ఉక్కుకు అర్పణచేసిన రైతుల ఉదారత తెలుగు జాతి సంఘటిత సంకల్పానికొక గుర్తుగా ఉండి పోవాలని, వారి త్యాగానికి భంగం వాటిల్లే చర్యలేవైనాకూడా తెలుగు ప్రజలు క్షమించరనీ చెప్పారు.ఖలీల్ అహ్మద్ గారు మాట్లాడుతూ ఒక స్థానిక ప్రజల నాయకునిగానే కాక, ఉమ్మడి రాష్ట్రాల తెలుగు ప్రజల ఆకాంక్షలను, పోరాట చరిత్రను తెలిసిన వాడిగా వాటి పరిరక్షణకు తన వంతు కర్తవ్యం నెరవేరుస్తాని, తన సంఘీభావం ప్రకటించారు. దాసరి కృష్ణ మోహన్ గారు ప్రసంగిస్తూ పూర్వ పాత్రికేయునిగా చారిత్రక నేపథ్యం దృష్ట్యా ఉక్కు పై తెలుగు వారి హక్కు ప్రశ్నింపజాలదనిదని, పరిరక్షణ ఉద్యమం ముందుకు నడిచి విజయం సాధించాలని ఆశించారు .రాజంపేట జనసేన నాయకులు మల్లిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ నడుస్తున్న కాలంలో నూతన అధికార పక్షం వహిస్తున్న తమ పార్టీ, అదేవిధంగా తమ ఎన్ డి యే కూటమిలోని ప్రాథమిక సభ్యులైన బిజేపీ, తెలుగుదేశం పార్టీలు సమిష్టిగా తెలుగు వారి ఆర్థికస్థితిపై దీర్ఘకాలిక నష్టాన్ని తెచ్చే ప్రైవేటీకరణ విధానాలను వెనక్కి తీసుకోవాలని నొక్కి చెప్పారు. తెలంగాణ విద్యా వేదిక సభ్యులు, ప్రవాసాంధ్ర ప్రముఖులు, సాహితీ వేత్త సాజీ గోపాల్ మాట్లాడుతూ అసలు మొదటిగా విశాఖ ఉక్కు ఆవిర్భావంలో , హక్కుల పరిరక్షణ ప్రస్థానంలో వామపక్షాలు, విద్యార్థులు, ప్రగతిశీల వాదులు పోషించిన ఘనమైన పాత్రను నేటి సమాజంమరచిపోతున్నదనీ, ఎట్టి పరిస్తితులలోనూ మోదీ ప్రభుత్వం యొక్క ఈ దుష్ట ప్రైవేటీకరణ ఎత్తుగడ పారకుండా కాపు కాయవలసినదని తెలుగు రాష్ట్రాల నుండి పాలక కూటమి సభ్యులైన తెలుగు దేశం, జనసేనలను గట్టిగా డిమాండ్ చేశారు. అలాగే ఉత్తరటెక్సాస్ తెలుగు సంఘం అధ్యక్షులు శ్రీ సతీష్ బండారు , ప్రవాసాంధ్ర ప్రముఖులు శ్రీ పోలవరపు శ్రీకాంత్, శ్రీ కోటపాటి, కామన శ్రీనివాసు గారు తమ సంఘీభావం వినిపించారు.

చివరిగా చిన్నారులు హంసి నంబూరు, చైత్ర నంబూరు దేశభక్తి గేయాన్ని , శ్రీమతి గుర్రం శివమ్మ గారు ఆచార్య ఆత్రేయ వారి "భారత మాతకు జేజేలు" పాడగా , సమన్విత మాడ, సింధూర , సాహితి వేముల దాశరథి వారి సుప్రసిద్ధ "ఆ చల్లని సముద్ర గర్భం" పాడగా , చిన్నారి పాప చుందూరు మోన్విత "దేశం మనదే, తేజం మనదే" అనే పాటకు చక్కటి నృత్యం ప్రదర్శించారు. సభ నిర్వహణకు దాతలుగా వ్యవహరించిన ఖలీల్ అహ్మద్ గారికి, దాసరి కృష్ణ మోహన్ గారికి , పోలవరపు శ్రీకాంత్ గారికీ, జాన్ ఫాదర్ చర్చి గారికి, నిర్వహించి విజయవంతం చేసిన శ్రీధర్ నంబూరు గారికి , రాజశేఖర్ బండపల్లె గారికి , లెనిన్ వేములకూ మిత్రులకూ పరిపరి విధాల ధన్యవాదాలు తెలియజేయడమైనది

# శ్రీనివాసరాజు ను పరామర్శించిన దుర్గి, వెల్దుర్తి మండలాల ఆర్.ఎం.పీలు. పి.ఎం.పి. లు.

జనసముద్రంన్యూస్, జులై 8, పల్నాడు జిల్లా, మాచర్ల , మాచర్ల నియోజకవర్గ, మాచర్ల డివిజన్ ఆర్.ఎం.పి పి.ఎం.పి అసోసియేషన్ వ్యవస్థాపకులు శ్రీనివాసరాజు ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కింద పడి చెయ్యి విరగడం జరిగింది. మెరుగైన చికిత్స కోసం నర్సరావుపేట మ్యాక్స్ కేర్ హాస్పిటల్ నందు ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. సోమవారం ఉదయం దుర్గి, వెల్దుర్తి, మండలాల ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ నాయకులు హాస్పిటల్ నందు శ్రీనివాసరాజుని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గి మండలం అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకయ్య, సెక్రటరీ నాగూర్ భాష, శివ, మరియు వెల్దుర్తి మండల ప్రెసిడెంట్ లక్ష్మణ్, సెక్రటరీ రమేష్, షేక్ సైదా, పాల్గొన్నారు



# సజ్జల ఆదేశాలతోనే నాడు అనపర్తిలో పోలీసుల దాడి

## చంద్ర దండు ప్రకాష్ నాయుడు ఏపీ మాంస అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్

- చంద్రబాబుకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు
- నన్ను హతమార్చడానికీ అధికారుల ప్రయత్నం
- పోలీసులకు 'చంద్రదండు' వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రకాష్ నాయుడు ఫిర్యాదు
- అనపర్తి సీఐ శివగణేష్కు ఫిర్యాదు. చేస్తున్న ప్రకాష్ నాయుడు



జన సముద్రం న్యూస్,09జూలై,అనంతపురం.

వైకాపా ప్రభుత్వ సలహా దారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశాలతో గతేడాది ఫిబ్రవరిలో రాజ మహేంద్రవరం ఈస్ట్ జోన్ డీఎస్పీ భక్తవత్సలం, అనపర్తి సీఐ వి.శ్రీని వాస్, ఎస్సై పి. అప్పారావు తనపై దాడి చేసి హతమార్చాలని చూశారని 'చంద్రదండు' వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రకాష్ నాయుడు తూర్పుగోదావరి జిల్లా అనపర్తి సీఐ కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేశారు. 2023 ఫిబ్రవరి 17న అనపర్తి నియోజకవర్గంలో చంద్రబాబు పర్య టనకు పోలీసులు సృష్టించిన అడ్డంకులు, తనపై జరిగిన దాడిని వివరిస్తూ సీఐ శివగణేష్కు ఫిర్యాదు అందజేశారు. సజ్జలతోపాటు అప్పటి డీఎస్పీ, సీఐ, ఎస్సైలపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

**అనంతరం చంద్ర దండు ప్రకాష్ నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ**

'చంద్రదండు పేరుతో చంద్రబాబుకు రక్షణగా వెళుతుంటాం. రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా నిరుడు ఫిబ్రవరి 17న అనపర్తి నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన చేపట్టారు. సజ్జల ఆదేశాలతో పోలీసులు బిక్కవోలు మండలం బలభద్రపురంలో బారికేడ్లు పెట్టి ఆయన్ను అడ్డుకున్నారు.

వాహనాలనూంవెళ్లనీయకపోవడంతోఆయన బలభద్రపురం నుంచి అనపర్తికి చీకటిలో కాలినడకన 7 కిలోమీటర్లు చేరుకున్నారు. చంద్రబాబు ప్రసంగించే వాహ నాన్ని పోలీసులు స్వాధీనం చేసుకోవడంతోవేరే వాహనంపై నిల్చొని మాట్లాడుతుండగా విద్యుత్తు సరఫరా నిలిపేశారు. చాలామందిపై లాఠీఛార్జి చేశారు. చంద్రబాబుపై భౌతిక దాడికి యత్నించగా చంద్రదండు సభ్యులం అడ్డుకున్నాం. సీఐ శ్రీనివాస్ నన్ను కొట్టడంతో కింద పడిపో యాను. డీఎస్పీ భక్తవత్సలం నా గొంతు నొక్కి అరవకుండా చేశారు. స్థానిక నాయకులు నన్ను ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఆసుపత్రి వారు ఎంఎల్సీ పత్రాలను స్టేషన్కు పంపించినా అనపర్తి పోలీసులు కేసు నమోదు చేయలేదు. ఈ విషయం ఇప్పుడు తెలియడంతో ఫిర్యాదు చేశాను' అని చెప్పారు. నాటి ఘటనలో తమ ఆంక్షలు దాటి అనపర్తిలో సభ నిర్వహించారంటూ చంద్రబాబుతో పాటు వెయ్యి మందికి పైనే పోలీ సులు కేసులు బనాయించడం గమనార్హం.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని... విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి జులై. 08.

జై భీమ్ ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గంటసాల గ్రాండ్ నియర్ లో ఘనంగా జరిగిన.... ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం.

పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రతిభ చాటిన 46మంది పేద దళిత విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ డిజిపి డి.కనక రత్నం.

మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకోల్లు భస్మాకర రావు ఆధ్వర్యంలో జరిగిన ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో.... పెద్ద సంఖ్యలో పాల్గొన్న సొసైటీ సభ్యులు.

**సార్వత్రిక ఎన్నికల్లో గుడివాడ శాసనసభ్యుడు విజయం సాధించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అభినందన సత్కారం చేసిన సొసైటీ సభ్యులు**

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్**

జై భీమ్ అన్న పేరు వింటేనే ఒళ్ళు పులకరిస్తుంది..... జై భీమ్ పేరుతో ఉన్న సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరం.

జై భీమ్ సంస్థ వ్యవస్థాపకులు భస్మాకర రావు చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి నేను ఎంతో స్ఫూర్తి పొందాను.

తల్లిదండ్రులు తమ ఆలోచన ధోరణి మార్చుకొని.... ఆడపిల్లలను బాగా చదివించాలి.

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వంతో పాటుగా.... దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎంతో కృషి చేస్తున్నారు.

ఆడపిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించేలా.... సీఎం చంద్రబాబు అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారు.

దళిత వర్గాల విద్యాభివృద్ధికి చేయూతనిచ్చే పథకాలను ఎన్డీఏ ప్రభుత్వం తిరిగి ప్రవేశపెడుతుంది.

పేద వర్గాల పిల్లల భవిష్యత్తు బాగుండాలనే లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుంది.

అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలి.

ఉన్నత స్థాయికి చేరుకున్న ప్రతి ఒక్కరు.... సమాజ అభివృద్ధికి తమ వంతు తోడ్పడాలి.

గుడివాడలో విద్యావంతులకు ఉపాధి కల్పించేలా.... కొత్త సంస్థలు రానున్నాయి.

ఐ లవ్ గుడివాడ నినాదంతో.... క్లీన్ అండ్ గ్రీన్ గుడివాడలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ కార్యక్రమంలో పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలె అనిల్ కుమార్ తాసిల్దార్ రాజ్యలక్ష్మి, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సుదేష్ బాబు, సొసైటీ అధ్యక్షుడు కోడూరు కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి రారాజు, కోశాధికారి సింగవరపు మల్లికార్జునరావు, దారం ఉపేంద్ర , జై భీమ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram